
గద్దర్
పాటలు

మధుసూదనరావు
13-2-82

Donated by
Sri T. Madhusodana Rao

# గద్దర్ పాటలు

జననాట్యమండలి ప్రచురణలు

జననాట్యమండలి
ప్రచురణలు

గద్దర్ పాటలు
(1971 నుండి 1981 వరకు)

తృతీయ ముద్రణ :
ఆగస్టు 1981

ప్రతులు :
ఐదు వేలు

ముఖచిత్రం :
టి. వైకుంఠం

వెల :
మూడు రూపాయల యాభై పైసలు

ముద్రణ :
అనుపమ ప్రింటర్స్
హైదరాబాద్

ప్రతులకు :
[illegible]
హైదరాబాద్
లేక
[illegible]
వరంగల్

A.C. No. 21686
C. 31643

# విషయసూచిక


| | |
|---|---|
| లాల్ సలామ్ | 1 |
| సిరిమల్లె సెట్టుకింద | 7 |
| కూలోల్ల పిల్లా | 12 |
| గ్యాంగోల్ల పాట | 14 |
| కల్లుముంతో మాయమ్మ | 18 |
| నా కూలినాలిన్నాలు | 21 |
| వొడ్డెరోల్లం ! | 24 |
| ఎత్తినాదే ఎర్రజెండా | 27 |
| మాయన్నా ఓ జీతగాడ | 29 |
| ఏం బతుకులు మనయిరో | 32 |
| హోలీ హోలీల రంగహోలీ | 36 |
| దొరోడో పాట | 40 |
| కరువు పాట | 41 |
| అయ్యా నే సదువుకునా బోనే | 46 |
| యాలరో యిూ మాదిగ బతుకు | 49 |
| రిక్షా దొక్కి రహీ మన్నా ! | 55 |

| | |
|---|---|
| నడవర్షో రెంకన్నా నడువరో | 58 |
| కంపిని కూలోడా | 60 |
| రిక్షావాల | 66 |
| ఏది గానేటట్లు లేదు ! | 69 |
| ఎన్నెలో యెన్నెలా | 72 |
| లస్కరు బోనాలంట ! | 74 |
| వరద పాట | 78 |
| దచ్చన్న దారిలో | 81 |
| సూర్యుడు సెంద్రుడు | 83 |
| రావనా ఉయ్యాలో | 84 |

"నీ వెనుకనుకని నేనుంటా!
నువు వెయ్యని దీపాన్నా!!"

# ‘ప్రజాసాహిత్యంలో కొత్త ఒరవడికి నాంది’

నిజానికి మరీ దగ్గరి విషయాల గురించి, వ్యక్తుల గురించి రాయడం గాని మాట్లాడటంగాని ఒక్కోసారి ఇబ్బందికరంగా ఉంటుంది. అలాంటి సమస్యనే ‘గద్దర్ పాటల’కు ముందుమాట రాయాల్సి వచ్చినప్పుడు నన్ను వేధించింది.

నేడు 1981లో నిలుచుండి ఆలోచిస్తే నాకు మసక మసగ్గా కాకుండా, స్పష్టంగానే 1971 నాటి రోజులు కళ్ళకు కడతాయి. సంవత్సరం వెనక సంవత్సరం రీలుగా కళ్ళముందు కదిలిపోతుంది. గతంలోకి తొంగిచూసినప్పుడు నిరాశ, నిస్పృహ కాకుండా గొప్ప అనుభవాలు తట్టినప్పుడు గుండె నిజంగానే ఆనందతో ఊగిసలాడుతుంది. తృప్తి కలుగుతుంది. కాని వెంటనే "జీవితం" ఆ ఆలోచనలను పక్కకు పెట్టమని ఆదేశిస్తుంది. దాంతో గతం తెర వెనకకు నిష్క్రమించి, కార్యాచరణ "ఇప్పుడు ఏమిటి" అని ప్రశ్నిస్తుంది. ఐనా సాహసం చేసి గతంలోకి తొంగి చూడటానికి ప్రయత్నిస్తాను.

రాత్రి అన్నది భయంకరమైనది! ఉదయం నిజంగా ఎంత ఆహ్లాదకరమైనది. ఈ రాత్రిలో బ్రతుకుతున్న దేశానికి (ఆంధ్రదేశానికి) శ్రీకాకుళ పోరాటం ఒక ఉదయంలా పుట్టించింది.

అంతకు ముందు అమాయకత్వంలో, ఆవేదనలో, తికమకలో జీవిస్తున్న మాకు ఏది చేయాలో, ఏది చేయకూడదో తెలియని పరిస్థితిలో జీవితంలోకి వెన్నెలలా, పిల్లగాలిలా, వర్షం చప్పుడులా, "అందమైన" ఆడపిలా మంచు తల్లిదనంలా, విచ్చుకున్న పూలలా కాకుండా ఉప్పెనగా జ్వాలగా, సముద్ర కెరటాలలా, భూకంపపు చప్పుడులా, ప్రళయకాల గర్జనలా పత్రికలు, రేడియోలు శ్రీకాకుళ వార్తలు మోసుకొచ్చాయి. అవే, కేవలం అవి మాత్రమే మా జీవితాలలో సమూలమైన మార్పుకు నాంది వాచకం పలికాయి.

సమిష్టిగా మేమంతా ఆలోచించినప్పుడు-సమాజం కోసం, ప్రజల కోసం, ప్రజల సేవలో కలిసి కట్టుగా పని చేసినప్పుడు-దానికి కళను ఆయుధంగా వాడుకోవాలనుకున్నప్పుడు-పాత కళను దురస్తు చేసి కాగడాలుగా ధరించాలనుకున్నప్పుడు - వేదనంతా మెదడులో నింపుకున్నప్పుడు, మళ్ళీ తప్పని సరిగా చిన్నతనంలోకి, చిన్న తనపు కాలం నాటి బాల్యావస్థలోకి తొంగి చూడక తప్పలేదు-అలా చూసినప్పుడు:

గ్రామీణ జీవితంలోని ఉదయం. పశువుల మందలు వెళుతుంటే దుమ్ముతో నిండిపోయే వీధులు, కాకులు మాదిగా పిట్టల కూతపాటవు, నాగలి భుజంపైన పెట్టుకొని రైతు పొలంవేపు వెళుతుంటే, స్త్రీలు ఎత్తిన బిందు కడవలతో చెరువు వేపునుండి తిరిగి వస్తుంటారు. బాలవంత గంట ఊపుతూ, శంఖం ఊదుతూ, "సీతమ్మ వల్లగుండదపి, సీవాకిలి పల్లగుండదపి" అంటూ ఇల్లిల్లూ తిరుగుతూ భిక్షం అడుక్కుంటూ ఉంటాడు-దీనితో గ్రామీణ జీవితం ప్రారంభమయితే, రాత్రి ఏ భాగోతంతోనో, చిరుతల ఆటతోనో ఆరోజు అంతమౌతుంది.

ఈ మధ్యకాలం - అంటే ఉదయం లేచిన నుండి మళ్ళీ పొద్దు పోయి పడుకునేవరకు: శ్రమతో కూడుకున్న జనజీవితంలో ఆట, పాటకు

కూడా స్థానమున్నది. ఒక్క ప్రక్క శ్రమజీవి తన కష్టం మరిచిపోయేందుకు, తను చేస్తున్న పనికి ఊపునిచ్చేందుకు అక్షరాలను, పదాలను కూర్చుకొని, పాటగా పేర్చుకొని, రాగం అతికేసి కూనిరాగాలు తీస్తూ ఉంటాడు. మరోప్రక్క ప్రజలను సంతోషపెట్టే కొన్ని తెగలు కళారూపాలను ఆశ్రయించి బతుకు వెళ్ళదీసుకుంటూ ఉంటాయి. ఇలా తమ కళను ప్రదర్శిస్తూ భిక్షం ఎత్తుకొని బ్రతికేవారు ఈ ప్రాంతంలో చాలా మంది ఉన్నారు.

భిక్షగాళ్ళలో బైరూపుల వాళ్ళు (బైరూపులోళ్లు-బహురూపాలు ధరించే వారు) అనే తెగ ఒకటి తెలంగాణ ప్రాంతంలో ఉన్నది; శారద వాళ్లు (బుర్రకథలు చెప్పే వాళ్ళు) జాంబవంత, కాటిపాపలోడు, గోసాయి, (కొండమామ-జోశ్యంచెప్పే వాళ్ళు), మందెచ్చోడు, ఎలగందలోడు, మాసరపోడు, సిద్ధివేషం, పిట్టలదొర వేషం (జోక్కర్ పార్ట్) ఇలా వీరు ముప్పయి మూడు రకాల వేషాలు వేస్తారు. వీరు కాకుండా బుడుబుడుకల వాళ్ళు, పోచమ్మలోళ్లు, ఫకీరోళ్లు, దాసరోళ్లు, కిందరోళ్లు, వీరముష్టోళ్లు, పూసలోళ్లు, మందులోళ్లు, కుంచెర్కలోళ్లు, పాములోళ్లు, గంగెద్దులోళ్లు, గుడ్డెలుగులోళ్లు, కోతిఆడించేటోళ్లు, పిచ్చుకుంట్లోళ్లు, సాధనాసురులు- పగటి వేషాలవాళ్ళు, భూపాలాలు పాడేటోళ్లు, పోతరాజువేషం, పోచమ్మవేషం, ఎల్లమ్మ వేషం, మల్లన్న వేషం, బుర్రాటలు, తోలుబొమ్మలు ఆడించే వాళ్ళు, ఎర్రగొల్లవాళ్ళు, (కాటమరాజు కథ చెప్పేవాళ్ళు) బైండ్లోళ్లు (జముకుల కథ చెప్పేవారు) వాగ్గోళ్లు (వాగ్గుకథ చెప్పేవాళ్ళు-బీరప్ప కథ) పాండవులోళ్లు (భారతం మాత్రమే చెప్పేవారు) హరికథలు చెప్పేవాళ్ళు, వెంకట్రాముడి భార్య వేషం (విధవ) వేసేవాడు, చాపలల్లుతూ "నవరోజుపి" మరి ఇతర పాటలు పాడే బైరూపుల స్త్రీలు సోది చెప్పే ఎరుకల స్త్రీలు.

తమ కళా నైపుణ్యంతో ఇలా ఎన్నెన్నో రూపాలను ప్రదర్శించే జానపద కళాకారులున్నారు. అలాగే వందలకొలది పల్లెపాటలు లేక ఇతర

సమయాలలో గ్రామస్థులు ప్రదర్శించే రూపకాలు.పీర్లపండుగ సందర్భంగా ఆడేదూలా, బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడే బతుకమ్మ ఆట। గోపాల కాలువల సందర్భంగా ఆడే కోలాటం, మొ॥నవి ఎంతో ఆసక్తిదాయకంగా ఉంటాయి. అంతే కాకుండా వర్షాలు మొదలయ్యే ముందు పాడే పాటలు, కాముని పున్నమి సందర్భంగా పాడుకునే "హోళీ" పాటలు, దీపావళికి ముందు పాడే భూపాళాలు. ఉత్సవాల సందర్భంగా చేసే భజనలు, వెన్నెల పాటలు, పాపపుట్టినపుడు కప్పవలె గెంతుతూ పాడే పాటలు, సమర్త సమయంలో పాడేపాటలు, స్త్రీలు పాడుకునే మంగళహారతులు

ప్రజలు శ్రమిస్తూ పాడుకునే పాటలు కూడా ఎన్నో ఉన్నాయి నాట్లువేస్తూ పాడేపాటలు, కలుపుతీస్తూ పాడేపాటలు, బండి తోలుతూ పాడే పాటలు, పంటమార్పిళ్లప్పుడు పాడేపాటలు, పొలిచేస్తూ పాడేపాటలు, సమూహ కాపర్లపాటలు, ఇవేకాకుండా ప్రజలు ప్రాక్టీసుచేసి వేసుకునే భాగోతం, చిడుతల ఆట మొ॥ రూపకాలు. ఈ విధంగా ప్రజల జీవితంతో మమేకమైన పాట, ఇతర రూపాలు ఎన్నెన్నో....।

చిన్నతనంలో చిలిపితనం రంగరించుకొని ఉంటుంది. కాబట్టి పైన చూపిన, చిన్న రూపాలను అనుకరించడానికి పిల్లలు ప్రయత్నం చేస్తారు. ప్రజలు పదేపదే పాడుకునే, ఆడుకునే ఈ రూపాలను అనుకరించడం వారికి ఎంతో వినోదదాయకంగా ఉంటుంది.

సరిగ్గా ఇక్కడే.ఈవాతావరణం లోనే గద్దర్ పుట్టి పెరిగాడు. కాబట్టి పీడన్నిటిని అనుభవించాడు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి "పేదరికం" కళ్ళతో లోకాన్ని చూశాడు. అప్పుడతనికి లోకంలో ఇంకేమేమి కనిపించాయి?

భూస్వామ్య వ్యవస్థలోని కులాలు, మతాలు, మూఢనమ్మకాలు ఒక పక్క దోపిడి, దౌర్జన్యాలు మరోపక్క; వీటిని బాగా పరిశీలించితే దోపిడిని నిరాఘాటంగా కొనసాగించడానికే కులాలు, మతాలు పుట్టాయన్నది అతనికి చాలా కాలం తర్వాత గాని అర్థం కాలేదు.

గద్దర్ తన తల్లిపాట రాస్తూనే, జీవితానుభవం అనే పాట కూడా రాయడం మొదలుపెట్టాడు. దొరలకు, ఇతర గ్రామ పెత్తందార్లకు ఒక పనిపేదవాడికి ఉండే వ్యక్తిత్వాన్ని పేదవాని గడపలో ఉండి నీచంగా గమనించాడు. కులం తక్కువతనం అనేది గ్రామాంలో మనుషుల్ని ఎంత హీనంగా పరిగణింపబడుతుందో తన జీవితంలో అనుభవించాడు. పనిపేదగా దోపిడి దౌర్జన్యాలకు గురయ్యాడు.

గ్రామీణ జీవితపు లోతుల్లోంచి ఇలా బయటకు వచ్చిన గద్దర్‌కు బుద్ధి తెలిసిన తర్వాత చిన్నచిన్న కవితల్లాడం సరదాగా ఉండేది. క్రమేణా ఈ ఉత్సుకతకి గ్రామీణవర్గ రాజకీయాలు జతగావడంతో అతనిలోని ప్రజాకవి బయటకువచ్చాడు. రోజురోజుకూ ఎదుగుతూవచ్చాడు.

గద్దర్ తన జీవిత అనుభవాలలోంచి ఒక్కొక్కటే తీసి పదును పెట్టి వాటి బాణాలుగా దేశం మీదికి వదులుతూ ఉంటాడు. సర్వసాధారణంగా అవి ఎక్కడతగలాలో అక్కడ తగులుతాయి. ఎంత కలకలం పుట్టించాలో అంత పుట్టిస్తాయి. మరి అతన్ని చూస్తే ఇంత 'పదునున్న' మనిషిలా అనిపించడు. నిరాడంబరంగా, ఉన్మాదిలా, ఈ సమాజాన్ని మార్చాలన్న దీక్షతో ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటాడు. ఆ కళ్ళతోచూసి ఆ మెదడుతో ఆలోచించడం అందరికీ సామాన్యమేనైనా ఇక్కడ ఈయన ఏదో 'చమక్' చేస్తాడు. కాని ఇది గారడీవాడి 'చమక్' కాదు. జీవితాన్ని చాలా మందికి తెలియనిచోట చటుక్కున పట్టుకొని అందరికి తెలి

సిన విషయమే ఐనప్పటికీ, మనలను ఆశ్చర్యచకితుల్ని చేసేట్లు చెబుతారు. చాలామంది కవులు తమ మమకారాన్నే ప్రజల మమకారంగా భావించి చాలా పేలవమైన ప్రయోగాలు చేస్తారు. కాని ఇక్కడే గద్దర్ విజయం సాధిస్తారు.

ముఖ్యంగా చాలామంది రచయితలు, కళాకారులు, తమకు ఎంతో జీవిత అనుభవం ఉంది అని ఇక జీవితంలో నేర్చుకోవడం మానేస్తారు. కాని ఈ కవి అలాకాదు; నిరంతరం జీవితాన్ని, సమాజాన్ని 'పెద్ద బాలశిక్ష' చదివినట్లు చదువుతారు.

జానపదుల భావప్రకటనా పద్ధతి (కళాత్మక) చాలా విచిత్రంగా ఉంటుంది. దాన్ని అధ్యయనం చేసి ఆకళింపుచేసుకోవడం కష్టంతోకూడుకున్న పనే; దీన్ని గద్దర్ పట్టుకున్నారు తెలంగాణా మాండలిక పదాలతో వాక్యాలు వేయించారు. జీవితాన్ని చెప్పడంలో (రాజకీయంతోకూడిన) జానపద గేయాలను మరోముందడుగు వేయించారు.

జానపదగీతాలు ఎలానైతే జనజీవితం నుండి అంటే సాంఘిక పరిస్థితులనుండి ఉద్భవిస్తాయో, గద్దర్ పాటలు కూడా అంతే కాని ఇక్కడ మౌలికమైన తేడాఒకటి ఉంది. అదేమంటే - జానపద పాటలు ఫ్యూడల్ సంస్కృతిని ప్రతిబింబిస్తే, గద్దర్ పాటలు ప్రజాస్వామిక సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

“ప్రజల భాష సజీవమైనది” అని మన మందరం ఒప్పుకుంటాము. ఆ భాషలో రాస్తే ఎంత మంచి ఫలితాలొస్తాయన్నది జననాట్య మండలి రచనలు, ప్రదర్శనలు చూస్తే సులభంగానే బోధపడుతుంది. (నగరంలో ప్రజానాట్యమండలి) వాస్తవానికి జననాట్యమండలి కార్యక్రమాలలో

భాగంగానే గద్దర్ ఎదిగాడు. జననాట్యమండలి రచనలు (సమిష్టిగా) ప్రజా సాహిత్యంలో కొత్తపుంతలు తొక్కాయి. గత దశాబ్ది ఆరంభం నుంచి ఇంతవరకు గద్దర్ సృష్టించిన పాటలు, ప్రజాగేయాలలో ముఖ్యంగా ప్రజా భాషలో ఒక నూతన ఒరవడిని సృష్టించాయి. (తెలంగాణ పోరాట గేయాల్ని, రచనల్ని మినహాయించి) తెలుగు సాహిత్య చరిత్రలోనే ఇది ఒక గొప్ప మార్పు : గత పది సంవత్సరాలనుంచి వెలువడ్డ గద్దర్ పాటలు అటు తెలుగుదేశంలోని పల్లెపట్టుల్లో, ఇటు బస్తీలలో అమిత ప్రాచుర్యం పొందాయి.

గద్దర్ తల్లి పేరు లచ్చుమమ్మ : ముసలమ్మ ఆమె జీవితాంతం కూలి చేస్తూ బతికింది కష్టజీవి. ఇప్పుడు చర్మం ముడతలు పడ్డది. పొంట్లో పత్తిన వన్నెగిర్లింది ఆమె గద్దర్ పాటలోని "సిరిమల్లె చెట్టుకింద" పాటలో మనకు కనిపిస్తుంది : చివరికి ఈ పాటలోని లచ్చుమమ్మ చిన్నపాటి జన ఒక వ్యవసాయ కార్మికురాలు. ఆమె జీవితాన్ని చిత్రిస్తూ -

"దీపావళి వచ్చె  
దీపమే తేవాలె  
శివరాత్రి వచ్చింది  
ఉపవాసముండాలె  
ఏ బతుకంత శివరాత్రె లచ్చుమమ్మో లచ్చుమమ్మో  
ఏ బతుకంత ఉపవాస - లచ్చుమమ్మో లచ్చుమమ్మో"

ఇక్కడ జీవితం, కళ, సంఘర్షణ పెనవేసుకొనిపోయి "జిగేల్" మని మెరుస్తుంది. ఇలాంటి బలమైన భావచిత్రాలు సృష్టించడంలో గద్దర్ ఎంతో నేర్పరి; అలాగే ఒక జానపద గీతంలో ఒక చైతన్య

"బొట్ల బొట్ల చీరగట్టి
బోనగిరికి పేపేబోతే

.... .... .... .. "

అవి వర్ణించ బడితే - గద్దర్ ఇలా అంటాడు
"కాలవల్లు మాయకొని - లచ్చుమమ్మో లచ్చుమమ్మో
నువ్వు కూలిదండులో జేరు - లచ్చుమమ్మో లచ్చుమమ్మో"

ఇలా గద్దర్ తన దృక్కోణం నుండి ఆ రైతు స్త్రీని వదుపుతాడు, ఈ రకంగా నూతన దృక్కోణం నుండి పాత జానపదగేయాల స్థానే కొత్తవి రాశారు: "కల్లుముంతో మాయమ్మ," "పిలిమల్లె చెట్టుకింద" "లచ్చుడు బోనాలంట," "కూలోళ్ల పిల్ల," "భారతి కిరియాల," "రావనా డియ్యాల" "సూర్యుడు చెంద్రుడు,". మొ॥ పాటలు పై పాటల ద్వారా గద్దర్ ఆశించింది పూర్తిగా సాధించగలిగారు (ఈ ధోరణిలో ప్రజా గేయాలలో మొట్ట మొదటి సారిగా 1970 తర్వాత వెలువడిన పాట శివసాగర్ నరుడో । భాస్కరుడా ।।")

ఎమర్జెన్సీ ఎందరెందరో వీరులను, ప్రజాకార్యకర్తలను పొట్టన బెట్టుకొంది; విద్యార్థులు, విద్యాధికులు. యువకులు ఎంతోమంది అమరు లయ్యారు. ఎమర్జెన్సీ తొలగగానే, గద్దర్ రాసిన "పోలివోలీం రంగవోలీ" పాట ప్రచారంలోకి వచ్చింది.

"ఏ తల్లికడుపు పంటలోరి - చెమ్మకేలీలవోరి
కూలి తల్లికంటి పాపలోరి - చెమ్మకేలీలవోరి"

.... .... .... ....

"పాలికాపు కంతలమ్మవోరి - చెమ్మకేలీలవోరి
రైతుకూలి గుండెలమ్మవోరి - చెమ్మకేలీలవోరి"

.... .... .... ....

"సూరుడంటె మూరులమ్మవోరి - శెమ్మకేళింవోరి
సూరునంత ఇంటులమ్మవోరి - శెమ్మకేళింవోరి"

.... .... .... ....

"కన్ను తెరిచి కన్నుమూస్తె
కండ్లల్ల కదులుతుండ్రు
కాలుదీసి కాలువెస్తె
కాళ్లల్ల మెదులుతుండ్రు
పక్కనైన కొడుకులమ్మవోరి - శెమ్మకేళింవోరి
పక్కలల్ల కలిసిరమ్మవోరి - శెమ్మకేళింవోరి"

ఎంతటి తీవ్రమైన ఆవేదన ఇంత గొప్ప పాట సృష్టికి కారణమైనదో కాస్త ఆలోచనతో పరిశీలిస్తే సులభంగానే బోధపడుతుంది. ప్రజలలో అమిత ప్రచారంలో ఉన్న జానపద బాణీలో పోరాటచైతన్యాన్ని రంగరించి పై పాట రాశాడు గద్దర్.

కరువు పాట మొదటిసారి విన్నప్పుడు నాకు ఎటూ దిక్కుతోచలేదు. గద్దర్ పాడనైతే పాడాడు, వెళ్ళనైతే వెళ్ళాడుగాని. అప్పుడు అనారోగ్యంగా ఉన్న నాకు ఆపాట తప్ప మరొకటి కన్పించలేదు, వినిపించలేదు. చెవుల్లో ఆపాట గింగురుమంటూనే ఉంది. కరువు వాతపడి పంటలు, జీవితం దెబ్బతీసుకున్న రైతు ఆపాట విన్నాడంటే, బోరున ఏడ్వాల్సిందే. ఇక్కడే కవి ప్రజల గుండెలోతుల్లోంచి చెప్పి, మళ్ళీ వారి మెదడుకు పదును పెడతాడు. పాట విన్న తరువాత "ఆహా" అని అనకుండా ఉండడం అసంభవం: ఎందుచేతనంటే ఈపాటలో గ్రామీణ ప్రజలు నిత్యజీవితంలో సర్వసాధారణంగా వాడే సజీవమైన భాష మనకు అడుగడుగునా కనిపిస్తుంది. మొగులు దిక్కు, బుగులుబుగులు, నేగులొచ్చి, మొదల్లకే, తుకంబోసి, ఒట్టిమొలిచ్చె, పొట్టకొచ్చి, పాలిత్తంపాలు, నాగబెత్తు, ఈనేలప్రై, పిల్లికూన

కోతిపిల్ల, రామచిలుక, పావురాలు, ఎడమటం, అరిగోవ, కావురాలు మొ॥ ఎన్నో....ఇంకా....

"ఇత్తుకు ముత్తి సమని
ఇత్తవాలు దీసుకొచ్చి"

"పప్పురాళ్లు నమ్మినోడు
ఉప్పురాళ్లు నమ్మరాయె"

"కలకల కలమవ్వ పేమ
గలగల గలమని మాడిపోయె"

"పసుల మొకం జూస్తుంటే
పానమెల్లి పోతుండె...."

"చేతులార గడ్డలకు
అప్పజెప్పి దినమొచ్చె"

"పంటలన్ని పోయెనంక
పానముండి ఫలమేమి...."

ఇంతకన్న జీవితాన్ని పోరబోసి చెప్పడం ఏముంటుంది? ప్రజలే తమ గాథలను పాడుతున్నారా అని భ్రమింపజేస్తున్నారు కవి ఇక్కడ.

కొన్ని పాటల్లో జీవిత చిత్రణ ఎంతో గొప్పగా చెప్పబడుతుంది. బస్తీలో, గ్రామాల్లో అనేకమైన పనులు చేసేవాళ్ళను బాగా అధ్యయనం చేసి, దానికి సరిగ్గా సరిపోయే దరువు (Tune) ఎన్నుకొని అప్పుడు వాటితో ఒకపాట సృష్టిస్తారు.

"వాడ్డెకోల్లం" అనే పాటలో —

"ఎండలో మూరముష్కాలి
మాగిన ముంతయినారి"

"కల్లుకు ఒక నోటిచ్చి
ఓటు దెంగిపోతారు"

"రక్తం చింతచిగురా
రాతలోనె రాసిలేము"

'గ్యాంగోల్లం' అనే పాటలో —

"గై రాజరేపి
నాగంజిల పప్పేసినాడు"

"కత కత కత కొడుతుంటె
కుత కుత కుత ఉడుకుతాము"

"గ్యాంగోల్ల మందరాము
గన్నులయ్యి మోగుతాము"

అలాగే "రిక్షవాలా" అనే పాటలో —

"దగ్గి దగ్గి బొక్కలేమో
పుచ్చిపోయి ఇల్లదాయె"

"గంజిపోక్కి కన్నయింట్ల
గవ్వకూర బెట్టలేదు"

శ్రమ గురించి చెప్పేప్పుడు కూడా గద్దర్ చాలా మెళకువ చూపిస్తాడు. పనిముట్ల గురించి, గ్రామాలలోని స్థలాల గురించి, పని పద్ధతి గురించి, మొదలైన విషయాలు చాలామట్టుకు అతనికి తెలిసే ఉంటాయి. లేదా సేకరిస్తాడు. 'మాయన్నా ఓ తీతగాడ', 'దర్పన్నదారిలో,' 'నాకూలినాలన్నాడు'-మొ॥ వన్నీ యీ కోవకు చెందుతాయి. అలాగే ప్రజల మామూలు సమస్యలు-సర్వసాధారణమైనవి కూడా అతని ఆలోచనల నుండి తప్పించుకొనిపోలేవు-ఈ సమస్యలతో కూడా పాటలు సృష్టించబడ్డా అవి మనకు అనుమానమేస్తూ ఉంటుంది. కాని ఆ అనుమానాలను "అన్నోడు లోనాలంట", "ఏటి గానేటిట్లలేదు" అనే పాటలు తీరుస్తాయి.

"అన్నోడు లోనాలంట" అనే పాటలో

"పసిపిల్ల లున్నారు
పశుల మొకం జూస్తారు
మల్లొచ్చే నాటికల్ల
మందైనో యిట్లనో"

"ఆ పూటకు లేనోల్లామో-ఓ బావయ్యా
అప్పుల పాలై పోతామో-ఓ బావయ్యా"

"గొర్రెపిల్ల కోద్దాం బావో
ఎర్ర లోసం తీద్దాం బావో"

"ఏటిగానేటిట్లలేదు" అనే పాటలో—

"జెనమొచ్చి నోరంతా
చెందు చెందు అయిపోతే
తొక్కు నూరుకుందామని

చింతపండు కొనబోతే
చింతపండు ధరవేమో-నాగులోనాగన్నా
చింతలెక్క కూకుండే-నాగులోనాగన్నా"

"నీ గుడ్డి దీపమారిపోయె-నాగులోనాగన్నా
నీ గుడిసంతా చీకటాయె-నాగులోనాగన్నా"

గద్దర్ శ్రామికవర్గ పక్షపాతి : అంటే శ్రమపట్ల పక్షపాతం కల వాడు. కాని అందర్నీ ఒప్పించి మెప్పించే పాటలు రాసే నేర్పు అతని కలానికుంది. గద్దర్ పాటలలో శ్రమగురించి చెప్పిన రెండు పాదాలను ఉదహరిస్తాను.

"నీ చెమటసుక్కని చేముందా
నీవు చెయ్యని చీరుందా

పై పాటలను శ్రద్ధగా గమనిస్తే మనకు ఒక విషయం బోధపడుతుంది. అదేమిటంటే - గద్దర్ పాటలు ప్రజలను నేరుగా చేరుతాయి ప్రజలను చేరడం మాత్రమే కాదు. వారి జీవితాలలో భాగంగా మారుతాయి. ఎందు చేతంటే అవి వారి జీవిత వాస్తవాలనుండే ఉద్భవించాయి కాబట్టి. ఇంకా వివరంగా ఈ పాటలు ఎలా సృష్టింపబడతాయో చూద్దాం.

ఒకటి : ప్రజారాజకీయాలను (విప్లవరాజకీయాలు) వివరిస్తూ, ప్రజలకోసం, ప్రజలభాషలో రాయడం : రెండవది ; ప్రజలలో బాగా ప్రచారంలో ఉన్న జానపద బాణీ తీసుకోవడం : మూడవది ; ప్రజలు వాడే భాష అంటే పలుకుబళ్ళు, జాతీయాలు, సామెతలు, మొ॥ నవి పాటలలో చోటుచేసుకోవడం; నాలుగు : వీటన్నిటి కూర్పు, కేవలం ఈ

పద్ధతి ననుసరించే గద్దర్ పాటలు రాస్తాడు. అందుచేతే అవి బలంగా ప్రజలలోకి వెళ్ళగలుగుతున్నాయి.

గద్దర్ ఒక పాట రాయాలనుకున్నప్పుడు దానిపై చాలా శ్రమిస్తాడు. ముందు ఒక బాణీ పట్టుకొని రోజులకు రోజులు గొణుగుతూనే ఉంటాడు. చివరకు ఆ బాణీలో తను రాయదల్చుకున్న వస్తువులో రెండు పాదాలు సమకూర్చుకుంటాడు. ఇక ఆ పాదాలను పదేపదే మననం చేస్తూ ఆదరువు తనకు ఉఃరిగం చేసేలా చేసుకుంటాడు. ఆ పాటకు ఇంకా జీవం రావడానికి ఆ పాటవస్తువుకు సంబంధించిన స్థలాలపేర్లు, ఊర్లపేర్లు, ప్రకృతివర్ణన, పక్షుల పేర్లు, పనిముట్ల పేర్లు, పశువుల పేర్లు, కులాల పేర్లు, కొలతలు మొద లైనవి మననం చేసుకుంటాడు. లేదా విడిగా కాగితాలపై రాసుకుంటాడు. పై సమాచారాన్నంతా ఉబుసుపోక చెప్పినట్లు కాకుండా అతనుచెప్పదానికి నిర్ణ యించుకున్న వస్తువుకు సంబంధించిన జీవితంలో పెనవేస్తాడు. ఇక అప్పుడు ఆ పాట నిజంగానే బలంగా తయారవుతుంది.

ఇక అప్పుడు ఆ పాట విన్న వాళ్ళు విస్తుపోవలసిందే. పాట పూర్తిగా వినేంతవరకు శ్వాస పీల్చుకోకుండా జనాన్ని అలాగే నిలబెట్టేస్తాడు. ఐతే ఇక్కడ గద్దర్ చెప్పేవిషయం కొత్తదా? కాదు - అందరికీ అంతో ఇంతో తెలిసిందే: కాని దాన్నే ఇంత కొత్తగా ఎలా చెప్పగలుగుతున్నాడు. ఇక్కడ అతడి నూతన రాజకీయ దృక్కోణం కూడా చాలా ముఖ్యపాత్ర వహిస్తుంది. ఇక రెండవది: ఉన్నత కళారూపం:

ప్రజల జీవిత విధానం గురించి తెలియాలంటే; ఆయా పరిస్థితు లలో బ్రతకగలగాలి, లేదా సంచరించి ఉండాలి: ఇక్కడ గద్దర్ చిన్న తనం (బాల్యం) మనకు తెలుపుతున్నదేమిటి? అతను పరిస్థితులలో సంచ రించలేదు. బ్రతకగలిగాడు సరిగ్గా ఇక్కడే మనకు "ప్రేమ్‌చంద్" గుర్తుకు వస్తాడు. ప్రేమ్‌చంద్ భారతదేశ గ్రామీణ విశ్వరూపాన్ని ఎంతో సమర్థ

వంతంగా చిత్రించగలిగాడు. మరి గద్దర్ ..! ఇతడు తన రాజకీయ దృక్పథంలో భారతదేశ పరిస్థితుల్ని సూక్ష్మంలో ప్రకాశింపజేస్తాడు.

ఒక తెలంగాణ మారుమూల పల్లెటూర్లో జన్మించిన గద్దర్ ఈనాటి స్థాయికి చేరుకోవడానికి ఎన్నో ముళ్ళ బాటలు పయనించి వచ్చాడు. ఎన్నెన్నో చేదు అనుభవాలను చవి చూసాడు. వివిధ వర్గాల వారితో సంచరించాడు. జీవితం అనే పాఠశాలలో నిరంతరం పాఠాలను అధ్యయనం చేస్తూనే ఉన్నాడు. తన కుటుంబాన్నే కాకుండా విశ్వకుటుంబాన్ని ప్రేమించాడు. తనకవితా ప్రవంతిలో మునిగితేలి తన గొంతుతో ఆలాపించి ఎల్లలు లేని లోకాలను తాకాడు. రాగంతో కోటలు బద్దలు చేసే శక్తి అతని కంఠానిది. ప్రజలసేవలో, ప్రజాపోరాటాలకోసం రాసే, గానంచేసే ఈ కళాకారుణ్ణి ఆలింగనం చేసుకునేందుకు గ్రామసీమలు పరుగెత్తుకొస్తున్నాయి. మా గురించి రాసి, గానం చేసే ఓ కళాకారుడా!! రా!! నిన్ను మళ్ళీమాలో ఐక్యం చేసుకుంటాం అంటున్నాయి.!

వర్గీస్.

మార్చ్, ఏప్రిల్ 1981.
హైదరాబాద్

# పోరాట ప్రజల గుండె - దప్పులం

ఆటా పాటా మాటా! ఆటా పాటా మాటా. మూడు వేరువేరో వేరుగా కనిపించనంత ముప్పేటగా ఒక కవి-గాయకుడిలో కలవడం, ఆదిమ మానవ గణ జీవితాన్ని ఆధునిక కాలంలో ప్రస్తుత క్షణంలో అపురూపంగా చూపించ గలుగుతూంది. అశేష ప్రేక్షక / శ్రోతల్ని మెప్పించగలుగుతూంది. ఇది సర్వసాధారణ విషయమైతే ఇక్కడ ప్రస్తావించ వలసిన పనిలేదు. సులభమైతే పేర్కొనడం అనవసరం. అనుకరించడానికి గూడా అందని స్వాత్మ్యం ఏదో ఇమిడి వుంది యీ కళాయంత్ర కాలంలో-అందుకే వేలంగా కూడా ఈనాడు గద్దర్ ను చూసాకనే ఇంకెవరినైనా చూడాలి.

ఒడ్డూ పొడుగూ, ఒక్క బలుపూ, పీలా గొంతూ, బరువూ లావూ-ఇవేవీ గద్దర్ సాంస్కృతిక కార్యక్రమంలో ఎవరికీ తోచవు. తనకంటె ఘనంగా రాగాలు సాగదీస్తూ పాడే వాళ్ళు వుండవచ్చుగాని కదలికలుంటేగా! ఒక్క పాటనో రెండు మూడింటినో, తనకంటె వీనుల విందుగా ఆలపించ గల వాళ్ళు వుండ వచ్చుగాని, నవ జీవత్వముంటేగా! తేలిగ్గా చలాకీగా దీపంలా కనిపించే వాళ్ళుండవచ్చుగాని, ఒళ్ళు రబ్బరులా అనిపించాలిగా! ఒక్క "రసాన్ని" మరొక్క "రసాన్ని" లాగా ఒక్కో మాట అతిగా కూడా పలికించవచ్చుగాని కంఠంలో ముఖ కవళికల్లో అవయవాల తేలికలో : "రసాని"కి తగినట్టు ఆ "రసాన్ని" అనుభవించి తనూ వా ననుభవింప జేయగలగడం గద్దర్ విశిష్టత.

పేరూ వూరూ ఎవరిక్కావాలి, గద్దర్ కావాలిగాని; అసలు పేర ఎవరికీ గుర్తుండనంతగా ఈ గొప్ప పేద పోరాట ప్రజా సంస్కృతి

మారు పేరై పోయింది. జన నాట్యమండలి చూసే యెత్తుకుంటా ఒక్క గద్దర్‌కే "పెద్దపీట" వెయ్యడం తనకే యిష్టం వుండదు. ఒకప్పుడు భూపాల్ అది, వంధ్యపాల గద్దర్ ఆటా మాటా పాటా సమ్మేళనం లాగుండేవి. విప్లవ రచయితల సంఘం మంటూ 1870లో కవులు, కథకులు, విమర్శకులూ, రైతాంగ సాయుధ పోరాటస్ఫూర్తితో, వయస్సుతో పనిలేక మనుష్యులొకరై సంస్థగా రూపొందాకనే ఏర్పడిందని, అందుచేత వి.ర.సం. అన్నది జననాట్యమండలి తమ్ముడని ఎవరైనా అనుకుంటే అది పొరపాటే. వి.ర.సం. ధైర్యంగా వేసిన బాట దానికేకాదు, ఆ తర్వాత ఒకటొకటిగా వచ్చిన సాంస్కృతిక సంస్థలన్నిటికీ. నిజానికి వి.ర.సం. కొత్తగా సాంస్కృతిక రంగంలో వేసింది "రాజ" మార్గం కాదు-రక్కసి ముళ్ళదారి-ప్రస్తుత "రాజ్య" విధ్వంసనా మార్గం. ప్రజాపంథా-దానికి విప్లవోద్యమ సారథులైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీకి, ఇంకా లోతుకెళ్ళి చూస్తే ఉద్యమ పోరాటకారులకీ, వారికి ఆవల, దావల ఇచ్చిన విప్లవ ప్రజాసేనానికీ చెందిన ప్రజాయుద్ధ సంఘానికి-నంబీవ్ గాని, మరొకరుగాని, గద్దర్ సహచరులే తప్ప అనుచరులు కాదంటే కారణం ఇది ఉమ్మడి కుటుంబం వంటి సంస్థ కావడమే. వీరందరికీ కూడగట్టి ఓర్పుతో ప్రజాకళకూ, ప్రజారాజకీయానికీ మధ్యగల విడదీయరాని సంబంధాన్ని తెలియజెప్పి, తొలిచూపుతో బాపూ విస్తరింపజేయడంతో బాటుగా పదునెక్కించి మాటను మూటాగా పాటను "కాటా"గా మాటాపాటా జతపడిన ఆటను సాంస్కృతిక పోరాటంగా మలిచి పెంచిన డా॥ బి. నరసింగరావు నిర్మాత, సూత్రధారి, నిర్వాహకుడు.

ప్రజానాట్యమండలి చివరి రోజుల్లో సాంస్కృతిక రంగంలో ప్రవేశించిన నాకు, జననాట్యమండలిగానీ, తదితర ప్రజాసాంస్కృతిక సంస్థలుగానీ ఆశ్చర్యం, మెప్పుకలిగించి వుండ కూడదుగాని, కలిగించాయి. శ॥ కలిగించింది, నిజానికి కనువిప్పు, బ్రహ్మంగారి తత్వాలు, సిద్ధప్ప

కత్వాలు, తుమ్మెద పాటలు, రాజకీయ వీధి భాగవతాలు, చెంచీతపాటలు, బురబుక్కల వారి మాటలధాటి, పిట్టలదొర ప్రసంగాలు, గొల్లసుద్దులు. ఇవి ఒకెత్తు; బుర్రకథలు ఒకెత్తు. ఇవన్నీ వీధులవాళ్ళని అలరించేవి. ఇక మధ్యతరగతి వాళ్ళకు నాటకాలు మొదటి జాబితాలో చేరివున్న వాటిని విశ్లేషిస్తే, రూపానికేముందని అనిపించవచ్చుగాని, వస్తువు' ఇతివృత్తం మంచి రూపాన్ని విరగొట్టి చూడడమే తప్పని తెలుస్తోంది. అదలాగా అల్లుకుపోతేగాని, సంస్కృతి-సందేశానికి రూపమనేది అడ్డంకి అనిపిస్తుంది. జానపద సాహిత్యంలో పురాణాలతూ, ఇతిహాసాలతూ, ఏమిలేనిపోని పుక్కిటి కథలూ "అచల" తత్వ బోధలూ మెట్ట వేదాంతాలూ, మూఢ విశ్వాసాలు, క్రూర దురాచారాలతో కూడిన గాథలూ కావలసినన్నివున్నాయి. ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు మొదలు అచల బోధ దాకా, సీత సమర్త మొదలు కుచ్చెల కథ దాకా, బ్రహ్మంగారి మొదలు యోగంటివారి దాకా, పాలక వర్గాల సంస్కృతే యీ ప్రజాకళారూపాల్లోకి విషంలా ఎక్కి-జనాన్ని నిర్జీవంగా నిష్క్రియగా వుంచి వేసేందుకే పనికివచ్చింది. తెలుగు రాజకథగాని, పెద బొబ్బిలికథగాని గత చరిత్రమంచి ప్రస్తుత రాజకీయానికి సరైన దారి సూచించనైనాలేదు. అందువేత రూపాన్నిబట్టి మాత్రమే జానపద సంస్కృతిని తలమీది కెక్కించుకోవడం తెలివి మాలినపని. అసలు మనది జానపద సంస్కృతే కాదు. ప్రజా సంస్కృతి. పాత రూపాల్నే వాడుకోవక్కర్లేదు. నిత్యజీవితంలో జనం తమ కష్టాలనూ, కన్నీళ్ళనూ మూలుగులనూ తెగువనూ తెంపరితనాన్నీ, ఎన్నెన్ని "నిత్య నూతనం" మైన కొత్త-వింత రూపాల ద్వారా ప్రకటిస్తుందో తెలుసుకోటానికి ఒక జీవితకాలం చాలదనిపిస్తుంది.

ఎంతోకొంత చదివి కుదురుగా ఏదో వుద్యోగం చేసుకుంటూన్న గద్దర్‌గాని, మరొకరుగాని, ఏటనేలా ఒడుపుగా పట్టుకుని సొంతపరచు కున్నారు: జనం వెంటబడి జనంతో వుండి అడిగి బతిమాలి, దబ్బగించి

అన్నిటికంటే ముఖ్యంగా తాము జనం మనుషులమేనని జనానికి నమ్మకం కలిగించి అభిమానం పుట్టించి నేర్చుకున్నారు. విశాలమైన ప్రజానంస్కృతికి చరిత్రకులాగే తత్వశాస్త్రాభావాలకు లాగే, కర్తలు ప్రజలే, ఇది మౌలిక సత్యం-దీన్ని తెలుసుకుంటే మన ప్రజల్ని వదలవు, ప్రజలు నిన్ను వదలరు. రూపమేగాక భాష; ఆ భాషలలో యాస; పలుకుబడి పోకడలు; "అవలీల" అనిపించేదానికి ఎంత ఓర్పుతో కూడిన కష్టం దాగొని వుంటుందో! తేలిక అనిపించే దానికంటె ఒరవడైనదేదీ వుండదు. ఆ సూక్ష్మం కథల్లో కొడవటిగంటి కుటుంబరావుకి తెలుసు-పాటల్లో గద్దర్‌కి తెలుసు.

1857లో తొలి భారతీయ స్వాతంత్ర్యపోరాటం ఒక "ఘదర్" 1913 ప్రాంతంలో అమెరికా పశ్చిమకోస్తా- కాలిఫోర్నియా రాష్ట్రంలో కాయ కష్టంచేస్తూ "మాతృ" భూమిలో కంటె ఎక్కువే సంపాదించుకుంటూ, పేద కూలీలైన సిక్కు రైతాంగంలో లాలా హర్దయాళ్ లాంటి మేధావులు రగిలించిన ప్రతీకారాగ్ని "ఘదర్" పత్రికగా మొదలై, ఆ కూటమి పేరునే "ఘదర్"గామార్చింది.. సైనిక పితూరీద్వారా బ్రిటీషువలసాధిపత్యాన్ని మట్టు పెట్టాలనే ప్రయత్నంలో ఘదర్ వీరులెందరో ప్రాణదానం చేయగా మిగిలిన వారు 1930 నాటికి కమ్యూనిస్టులయ్యారు. పెత్రరీలం కుటుంబాన్ని పూర్తు తుది భగత్‌సింగ్ జాతీయ విప్లవ యోధులు అంతర్జాతీయ కార్మిక వర్గ విముక్తి దృక్పథంవైపు పయనించారు. అతని అనుచరులుగాని, తూర్పు బెంగాలులోని చిటగాంగ్ ఆయుధాగారం మీద దాడి చేసిన అమరుడు సూర్య సేన్ అనుచరులు గాని, అండమాన్ దీవులలోని "సెల్యులర్" జైల్లో మార్క్సిస్టు బృందాలు కట్టారు. అయితే కొంతకాలం మితవాద అవకాశ వాదానికీ మరికొంతకాలం అతివాద దుస్సాహసిక విధానానికీ మార్చి మార్చి గురైంది కమ్యూనిస్టు ఉద్యమం - ముఖ్యంగా వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటాన్ని, జ్వాలలను అర్పడంలో తానూ చల్లని కన్నీళ్ల కడవలతో పాల్గొన్నాక, అరవయ్యేళ్ళకు డార్జిలింగ్ జిల్లాలోని నక్సల్బరీలో,

అనమ్మట తిర్యాప్యూర్‌లో, కేరళలో, గోపీవల్లభ్‌పూర్‌లో, తరైలో, ఇలా దావానలంలా శ్రీకాకుళానికీ, గోదావరిలోయకీ, ఈ నాటికీ, సిరిసిల్లా, జగిత్యాల లకీ వ్యాపించిన ప్రజాపోరాట సంప్రదాయం, మహోజ్వలమైన త్యాగమయమైన భవిష్యత్తువేపి ముళ్లదారిలో తూటాలగుండా పోలీసు కేంపులగుండా ఎదురుకాల్పుల హత్యాకాండ ముందుకి సాగిపోతుంది. అయితే తిరుప్పకాని అటు దిగని మీరి, మళ్లీ పుంజుకుంటున్న యీ తెలంగాణ పోరాటం వ్యవసాయిక విప్లవాన్ని ధ్యేయంచేసుకుంది నూతన ప్రజాస్వామిక నిర్మాణాన్ని లక్ష్యంచేసుకుంది. అయినా ఇప్పటినుంచీ దీని దూరదృష్టిలో సోషలిజం అంత లీనా లీనంగానైనా వుండితీరుతుంది. లేకుంటే వెన్నుగాని, వ్యూహంగాని, సవ్యంగా వుండవు. పైగా సంస్కరణల వూబిలో ఎన్నికల భ్రమంలో తప్పుడు ఎత్తుగడల ఫలితంగా నేటి ఊబిలో కూలావే ప్రమాదం ఎప్పుడూ వుంది. కాబట్టి విప్లవ రాజకీయ అవగాహన జనా విప్లవ సంస్కృతి విజంగా ఫలవంతంగాలేదు. గద్దర్‌కూ ఆయన సహచరులంతా, అనుచరులంటే వారికీ యిలాంటి చైతన్యమే కాదు, వర్గపోరాటాల అంతిమ పర్యవసానంగా సోషలిష్టు కమ్యూనిష్టు చైతన్యం వుండితీరాలి. దీనికి అవతారికి అధ్యయనం కంటె ముఖ్యం కావచ్చుగాని, అధ్యయనాన్నే అవగాహనవీ పూర్తిగా కించికి నెట్టడం అవివేకం. బుద్ధిజీవులూ, కష్టజీవులూ సంగమించే బిందువిదే. అక్కడికి వచ్చి చేయకునే క్రమంలో వున్నారు గద్దర్. స్వాగతం పలికేందు కెందరో పురోగాములులేరు.

## 2

"ఆర్టిస్టిక్" గద్దర్ కవితారీతికి దూక్కుడురు. తనకు పాఠకులకంటె ప్రేక్షక శ్రోతలే ముఖ్యం. ఏక్కోక్కు వగ "పాటక" అనమే. తన పాట వాళ్ళకే తన మాటా ఆటా వాళ్ళవే. అవేవీ శాస్త్రీయ చింతన కూరాలేక్కువు.

కరువులో చల్లకదలని విధంగా నింపాదిగా నిమ్మళంగా కొంత-ఎంత సంకేతాల స్వభావం సమకూర్చుకుని అగమ్య గోచరత్వానికీ తళుక్-బెళుక్ ట్రిక్-టెక్కులతో పాటుబడే కవులు నగ్నమునితో మొదలూ కాలేదు. అంతమూ కాబోరు. "ప్రయోగవాద" మనో "అనుభూతివాద" మనో ఏవో పేర్ల మెరల్లో నేసుకు మధ్యతరగతి కింద పాయా పాఠకుల్ని ప్రలోభ పెడుతూ కీర్తి ప్రతిష్ఠా సంపాదించుకోవచ్చు, ఆకర్షణా కలిగించవచ్చు. ఇవి మిణుగురులు కాకపోతే మెరుపులు-వంతులా, పిడుగులా ఏవో వుండీ యీ మెరుపులు సాహిత్యంలో "శిలాశాశ్వతం"గా మిగిలిపోయినా ఆశ్చర్యం లేదు. ఆసూయా పస్లేదు-కావల్సింది విరిసి వెలిగే దీపాలు-గుడిసెల్లో గుండెల్లో-చిమ్మచీకట్లో ఘోర నిరాశలో పోరాట సమ్మర్దంలో ఉద్యమ సంరంభంలో-కరదీపాలు వెలిగి వెలిగించేవి. కాలుతూ వెలుతురునిచ్చేవి. ముందు దారి చూపేవి. వీటి తైలం రక్తం.

ఇలాంటివి అపూర్వాలా? సుంకర చిత్రకథలు, నాజర్ పాటలు కోగంటి గేయాలూ వగైరా ఏ ముప్పైయేళ్ళ కిందటే వచ్చాయికావా? ప్రజానాట్యమండలి వుండేది కాదా? కాదని ఎవరంటారుగాని, ఏ ఒకటో, అరో తప్పిస్తే, జననాట్యమండలి-అందులోనూ గద్దర్-పాటలకూ వాటికీ మధ్య పోలికలటుంచి తేడాలను చూడవచ్చు. వాణియే ప్రధానంకాదు భాషలో పాండిత్యవాసనలు భూస్వామ్య దుర్గంధాలే-రైతు దృక్పథం అప్పట్లో తత్వాలనో పదాలనో ఆశ్రయించి వుండేవి. అనుకోకుండానే ఆధ్యాత్మిక ధోరణితోసేరి-నగ్నముని "శ్రీశ్రీ యుగం" అంతమైందని అంతే, ఆయన శ్రీశ్రీ స్థానంలో కోగంటిని యుగకర్తగా భావించడం వృత్తినే జరగలేదు-వ్యక్తినిబట్టి యుగమేమిటి? యుగ హృదయం (జీట్‌గెస్ట్) ఏ కవిలో నిండుగా, మెండుగా స్పందిస్తుందో అతడు పేరెన్నిక గంటాడు. శ్రీశ్రీదీ కాదు, కోగంటిదసలే కాదు, గద్దర్ది కూడా కాదు కాలం-అదిప్రజది-దాన్ని బలంగా పలికించిన కవి చరితార్థుడు.

సరోజ్ దత్తానుంచి, పాణిగ్రాహి వరకదాకా తీసుకున్నా ఆయుతుం కథలోనూ ఆయన పాత-కొత్త బూర్జువా జాతీయవాద ధోరణులు మిగిలి వున్నాగా గత వైభవాన్ని ప్రస్తుతించే సందర్భాలు కనిపిస్తాయి. కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేకాంధ్రమూ విశాలాంధ్రమూ కోరడం వేరు-గతంలో గోరంతల్ని కొండంతలు చెయ్యడం వేరు. వేమూలపల్లి శ్రీకృష్ణ, కాందేపూడి లక్ష్మీ నారాయణ, పులుపుల శివయ్య వగైరాలు అభూత కల్పనలకు గూడా వెనుకాడలేదు. అతిశయోక్తి అంటే అబద్ధమనే అవగాహన వారికిలేదు. దీనికి వాళ్లు వాళ్ళ పార్టీ అప్పటినుంచే బూర్జువా జాతీయవాదం ఉంది. అది వ్యక్తిగా ముదిరి 1962 తరువాత ఉన్మాద స్థితికి చేరుకుంది. దీనికి అంటు తెగులులాంటి రివిజనిజం తోడై చివరికా పార్టీ పట్ల "వామ- పక్ష పార్టీ"గా మిగలడమేగాక "అంతర్జాతీయ కార్మిక సమైక్యత" పేరున రష్యన్ సోషల్ సామ్రాజ్యవాద పూజా పీఠం ముందు దేశ స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలను బలిపెట్టడానికి గూడా సిద్ధమైంది. "నవమార్గం" అంటూ నవశకం అంటూ గుర్రాన్ని గాడిదనీ ఒకేలాచూస్తూ గాడిదకాళ్లు పట్టడానికే గాడిదకు మాలిష్ చేయడానికే "మార్క్సిస్టు" పార్టీ నిర్ణయించుకుని తానూ ఒకసాహిత్య సాంస్కృతికసంఘాన్ని నిర్మించుకుంటూంది. అయితే ఆపార్టీగానీ ఈ పార్టీగానీ చివరికి ఆర్.యస్.యస్ సైతం గద్దర్ పాటల్ని వంగపండు పాటల్ని పానాల నరికి శిక్షకులు మార్చి తమ సంకలనాలలో ప్రకటించుకునే దివాళాకోరు తనానికిదిగాయి. తమ రాజకీయ భ్రష్టతకే అది సాంస్కృతిక ప్రతిబింబం-బోధాదే అవంమంచి ఉత్ప్రేరణ పొందినప్పుడే కళ ముఖాన జీవకళ-లేనప్పుడు ప్రేతకళ-ప్రతిబింబానికి స్వయం ప్రకాశం ఎక్కడిది? ప్రతిధ్వనికి రసమెక్కడిది? నిశ్శబ్దాన్నే మహారసంగా భావించే వాళ్లు నారాయణబాబు నుంచి నగ్నముని దాకా ఉన్నారు. ఇది ఘనమనిపించే శూన్యత. బుద్ధిహీనత చేసే బహుపాత్రాభినయంతో ఇతో భాగం ప్రపంచాన్నే ఆయాంతగోరే మహోద్యమానికి కావలసింది. ప్రజల

మానవ, ధీరసంకల్పం. అది వాచ్యమైనంతగా వ్యంగ్యం కాదు. 'గలగల గలగల గోదావరి'ని చుక్కలూ ఉండలేవు, వాటి తోకలు పట్టిన నక్కలూ ఉండలేవు. ఎందు కంటే ఇది ఏటి ఏదురీత - మొసళ్ళను, మోసగాళ్ళనూ గండాలనూ గుండాలనూ సుళ్ళనూ, సురసళ్ళనూ ఎదుర్కోడానికి శక్తి పర్యాయపద మైన వ్యక్తే ఈది ఆద్దరి చేరుకోగలదు-చేర్పించగలదు-ఇదిగో గద్దర్ ఇలాంటి కవితాశక్తి - పర్యాయపదమైన వ్యక్తి - ఇప్పటికింకా అంకుర ప్రాయంగానే ఆరంభంగానే కనిపిస్తున్న భవిష్యత్తు యీ పాటల పోత.

చదువుకోడానికైతే చప్పగానూ, వినడానికేమో గొప్పగానూ వుంటాయని గద్దర్ పాటల విషయంలో ఒక విమర్శ. విమర్శ అనగానే ప్రతికూల విమర్శ అనో, కువిమర్శ అనో భావించవలసిన పనిలేదు. డా॥ చేకూరి రామారావు విమర్శ కూడా అలాంటిదేమీ కాదు. మిత్రుని సూచనగానే గ్రహించాలి తప్ప దాన్ని రాతివేష్ట అనుకోగూడదు. విమర్శనుంచి నేర్చుకోవలసింది రచయిత. రచనను బోధపరచుకోవలసింది రచనలో రచయిత లాగా అనుభవించవలసింది విమర్శకుడు - ఇది అన్యోన్యతా ప్రక్రియ. 'బాబూ' 'బాబూ' పల్లెపదో గద్దర్ రాసిన పాటా పాటనే తీసుకుందాం ఇందులో మనకు వినిపించేది నిస్సహాయమైన దీన మానవ దుస్థితి-మూగ గుండెమూలుగుకి అక్షర రూపమిచ్చిన తీవనిలక్తి దీన్ని విమర్శకుడు గ్రహించకపోతే అదిలోనే హంస పాదు పెట్టుకుంటున్నా రన్నమాట.

చెవికే, కంటికే ఒకే సమయంలో పట్టి తన వైపుకి లాక్కోగలిగిన కవితకు వచన కవితలో అవకాశం తక్కువ. ధారావాహ ఉదాత్త అనుదాత్త స్వర భేదాలు మాత్రమే కాలవిక్కారణ కాదే ఒక్కడే పరిపాటు చైతన్యాన్ని బలంగా తాకి ఎత్తి చూపి ముందుకి, పైపైకి తోసినట్టుగా తీసుకెళ్ళే వస్తు ప్రపంచాన్ని మార్చడానికి అనువైన తీవ్రతను శుద్ధిశీలా కలిగిస్తే రచన సఫలమైనట్టు-శిల్పం - వాక్యవిన్యాసం, ఎత్తుగడలో ముగింపులో నేర్పు.

నిర్వహణలో ప్రశ్న-ఇది అనవసరమని అనముగాని, ఇదే అవసరమనీ అనము ఎంచేతంటే రచన హృదయ కేంద్ర బిందువు పరివేషంలో లేదు. నిజాయితీతో గూడిన మనోభావం అక్షరమై పదమై వాక్యమై పాదమో అయి చెవికి తగిలినప్పుడు అది అదృష్ట సరుకో కాదో దాని మోతవల్లనే తెలుస్తుంది. దినవెచ్చపు సరుకు అలభ్యకమైందనీ, సొగసైన సరికీ కూడా కృత్రిమమైందనీ తనవి తానుగా విడదీసుకుంటుంది. సహజత్వం, సాధారణత్వమనిపించుకుంటే తప్ప రచయితది కాదు.

గ్రామంలో వుండి పట్నానికి వచ్చి ఏదో వృత్తిలో స్థిరపడి పెళ్లా పుల్లా గడిపాక గూడా నాగరికతా సౌకర్యంలోని గ్రామీణ భావ ధోరణి మామూలని ఎవ్వరూ అనబోరు.-దీనికి దానికి పోటీలేదు. లాయర్ ఇస్త్రీ ఏర్పాటు చేస్తేతప్ప: ఈ పక్కిరో ఇక, ఆ పక్కిరో ఇక తన ఒంటికి గుచ్చుకుని పక్షం అందాల పోటీకి ముస్తాబై వెళ్లే దాని పేరు 'అధునికత' కాదు - అది ఎన్నటికీ వేషధారి కాబోదు. ధరాయిదా చూపదు ఆడంబరాలకు పోదు. చైతన్యంతో సూర్యరశ్మిలా వ్యాపించి, ఇంకించి రచనలో వేడినీ, వెలుగునీ ఇస్తుంది తప్ప వేడుకనీ, ముచ్చటనీ కాదు. రూసో 'నోబుల్ శావేజ్' తరహా అమాయక ఆటవికతనుగానీ "పాస్టోరల్స్"లోని వర్ణ మందర బద్ధశైలివాన్నిగాని "ఆధునికత"కు పోటీ పెట్టడంలేదు మనం, నాగరికుడనైగూడ మనిషెప్పుడెలా జీవిత పోరాటాన్ని జీవన విస్తరణాన్ని ఏ రచనల చెక్కింది "నాగరికత"-పేరిట "నాగర సంస్కారం"-పేరిట ఇహనా ఆచ్ఛాదనలతో మరిపెట్టుకోక, వ్యక్తి వేదనతో పరిపెట్టుకోక ఏ రచనని మహా చారిత్రక శక్తుల దోహదక్రియకు పిడుగా ఎరువుగా జీవ ధాతువులా చేస్తాయో అప్పుడే నిజానికి మన్య అధునికులివి. పంచభూతాల "ఎలిమెంటల్" శక్తులే కాదు, అశేష ప్రజాకోటి పురోగమన ధాటి ఏ రచనకు అనన్యమైన శక్తినిస్తుంది. నిర్వేదాన్ని ఆయిస్తాయి. నిరసాన్ని

తోసేస్తావు - నిన్ను నీవే మీరి పెంచిని ఆముద్రుకుంటావు - అప్పుడొక నీకు "నీ" తనం లేదు. 'మన' తనం వస్తుంది. వర్గసమాజం వచ్చాక కవికీ పాఠక / శ్రోతకి మధ్య ఏర్పడి క్రమేపీ విస్తరించిన గండి ఇలాగే పూడ్చుతూ వర్గ రహిత సమాజం రాక ముందునుంచే కష్టజీవికీ బుద్ధిజీవికీ భావ, కార్య సమైక్యతకు ప్రాతిపదిక బలపడుతూ స్థిరపడుతూ పోతుంది. వ్యక్తి విశిష్టతావాదమనే భౌతిక భావదాస్యం ఏ కర్కశ వ్యవస్థలో పుట్టి పెరిగి చివరకు భస్మాసుర హస్తాన్నెత్తి వ్యక్తి సమగ్రతనే బంధించిందో, ఆ వ్యవస్థ మీదికి పీడిత వర్గశక్తులతో బాటుగా వాటిలో ఒకడైపోయిన నువ్వు రామం దాడిగా దెబ్బ తర్వాత దెబ్బ తీస్తూ దాని బురుజులకు లగ్గలు వేస్తూ ఆ దుర్గాన్ని ముట్టడిస్తావు - దశద్వార ధ్వంసంలో ప్రథమగణంలా విశృంఖలంగా అనాలోచిత విధ్వంసానికి పూనుకోవు సరికదా, చారిత్రక బాధ్యతను గుర్తెరిగి, పడిపోయే దోపిడీ గడిలో నీకు ముందు ముందు అక్కరకు రాగల వాటిని చేజిక్కించుకొంటూ, తక్కిన వాటిని నీ కాళ్ళతో తొక్కి చేతులతో నొక్కివేస్తావు - అప్పుడే నీ చూపులో వర్తమాన కాలం భవిష్యత్కాలంగా మార్పుచెందుతుంది. కలకు కల తోడౌతుంది. అంతేగాని కాలాన్ని పర్యంకంగా చేసుకొని నువ్వు సవిలాసంగా డోలికా కేళిలో మైమరచి పోవు - నీ కర్తవ్యం ఊగిసలాటకాదు. ముందంజ - నువ్వు అడ్డనడకల పీతవికావు, దౌడెత్తే అరబీ గుర్రానివి - మారుతూ, మారుస్తూనుగాని నువ్వుగానే వుండి మురుసుకుంటూ మురుసుకుంటూ మరుగున మురుగై అవుతావు - శుద్ధ అంతర్వేదనాగ్నిలో మాడి పోవైనా పోతావు - మనుగడ గురించిగానీ తిరుగుబాటు గురించిగానీ చేసిన బయల్పాటాలి, లలితంగా తగిలే 'జాలిగాలి'గానో నీ చెవికి వినిపించే రోదనగానో కాదు - పచ్చిపుండుగా మారిన గుండెలోంచి పెరికిన కత్తిలా, శత్రువు తలపైకి విసరబోయే కఠిన పాషాణంలా, కవితో కవిగా లేకుంటే ఆర్తితో చేసిన నీ 'ముళ్ళ కిరీటాల' గానీ కెమెరా కంటి నీ ఒంటి మేకులుగానీ

నిన్ను దగాకోరుగా దగుల్బాజీగా నిరూపిస్తాయి. పత్రికలు మెచ్చి అచ్చు కిచ్చి 'పేర్లు' పెంచుకోవచ్చు - సభలు కరతాళ ధ్వనులతో నిండిపోవచ్చు. ప్రజలకు మాత్రం నీ అసలు రూపు తెలీక పోలేదు. నీ 'కౌంటర్ ఫీట్'నరుకు చెల్లదు. 'పేరు' పెట్టుకో, 'ఎంబ్లెమ్' వుంచుకో, 'రబ్బర్ స్టాంప్', 'లెటర్ పేడ్', జెరాక్సు వగైరా హంగులు సమకూర్చుకో - ఫలితం శూన్యం - అక్షర వ్యాపారం 'తిరుక్షవర'మౌతుంది. వడ్డీ కూడా కిట్టదు - అక్షర లక్షాధికారీ! కళా కుబేరుడా, శిల్ప భోగీ, 'కావ్యానంద' సుఖభోగీ, కళా మర్మస్థాన వస్త్రజ్ఞ శిఖామణీ, ఒరే జిద్దాన్! రుక్కుల పక్కల తీస్తున్నావట్రా! హొస్తులను పూరేగిస్తున్నావట్రా! లాక్ కేప్, రాంబో, కాఫా, గాయస్, డిలాన్, థామస్, అలెన్‌గిన్స్ బర్గ్‌ల 'లలితా సహస్ర నామం' చెబుతున్నావట్రా! నీకూ నీ జనానికీ వంగనామాలు దిద్దుతున్నావు - నీ కళ్ళముందు సాగిపోతున్న మహా మానవ యాత్రలాంటి వర్తమాన చరిత్రకు యెదంగా వరదెత్తె నదీ తటాన నిలుచుని శిథిలమౌతూన్న నీ వ్యక్తిత్వాన్ని విశిష్టమైన దని భావిస్తున్నావు - పిచ్చాడా, పొగరుబోతూ, మాయావీ, ఇంద్రజాలీ, నీ అర్థం రంగు వెలసి పోతుందిరా! నీ కళాయి రాలిపోతూందిరా! తెలుసుకోరా బాబు! సమయం మించిపోలేదు అక్షరం అద్వితీయసిద్ధి - కళ అనవ్య మహాయుధం-సాహిత్యం యుద్ధరంగం సంస్కృతి మానవ జీవిత సాఫల్యానికి భావ ప్రత్యాకృతి - నీ మూలాలు చూసుకో - మూల్యాలను నిర్ధారించేవనే -

# 3

నీం గుండెలు దద్దరిల్లు తున్నాయి - పొడి ఇసక కప్పిన బుగ్గ అవుతూంది - నిట్టూర్పులనుంచి సెగలుబుకుతున్నాయి-అక్షరాలు అగ్నిగుండా

లవుతున్నాయి - ప్రజాయుద్ధానికి సాహిత్యమూ ఒక రంగమౌతూంది. పాట తూటాకంటె శక్తివంతమౌతూంది - రచయిత సాంస్కృతిక సైనికు లౌతున్నారు - 'దందహ్యమాన' దశాబ్దం గడిచి 'జాజ్వల్యమాన' దశాబ్దం మొదలైంది - ఈ వ్యవస్థ చీకటి కాష్టానికి నిప్పంటుకుంది. చీమలు ధీరు లౌతున్నారు - శ్రీశ్రీ యుగమో, గద్దర్ యుగమో కాదిది - ప్రజా విప్లవ పోరాటయుగం - దాని నట్టనడుమ నిల్చున్నారు గనుకనే దాని గుండె చప్పుళ్ల దప్పుల వాద్యంలా వినిపిస్తున్నారు, గద్దర్ మనుదౌతున్నాడు - చరిత్ర ప్రవాహ గతిలో వ్యక్తిలో సాదా వ్యక్తి తరంగ ప్రాయుడు కూడా కాదు - 'సాదా' వ్యక్తి నీటి వాలున పడిపోయె చెత్త - గొప్పవ్యక్తి ప్రవాహ పురోగమనాన్ని అవిరళ సార్థకంగా ప్రతిబింబించగలదేగాని దాన్ని యిష్టాధీనంగా మార్చలేదు - ప్రజలే చరిత్ర నిర్మాతలన్నది నినాదంకాదు. తిరుమంత్రం కాదు - ప్రత్యక్షరసత్యం - అందు వల్లనే గద్దర్ పాటల్లో 'నేను' పొరబాటున ఎక్కడైనా కనిపించినా, అది సమష్టికి ముద్దుతునకగానే తప్ప, పొద్దుంకోసం వచ్చి తిష్ఠ వేసుక్కూచునే 'నార్సిసిస్ట్' (తనంటే తానే మురుసుకునే తత్వం) ధోరణికిగాని 'మెగలో మేనియాకల్' (తనకు మించిన వాళ్ళెవరూ లేరనే ఆధిక్య భావం) పై ఒరికిగాని నిదర్శనంకాదు.

"వ్యక్తికి బహువచనం శక్తి" అని సూత్రీకరించిన శ్రీశ్రీ-శ్రీశ్రీ కంటె ఎక్కువ న్యాయం చేకూర్చుతున్న ప్రజాకవులలో ప్రథముడు గద్దర్-శివసాగర్‌లా గూడా నిర్మాణసంస్కారాలు ఎక్కడా చూపని సహజ కవుల్లోనూ గద్దర్ ప్రథముడే-'డీక్లాస్' ఆయిన కవుల్లోనూ ప్రథముడే-మరి గద్దర్ పాటలు పుస్తకంగా వస్తున్నాయంటే మొదట నేనమ్మలేదు-అచ్చైన అక్షరం చచ్చినదాన్తో సమానం.ఎందుకంటే మారే, పెరిగే విస్తరించే ప్రాణ గుణాన్ని అది పోగొట్టుకుని స్థిరమవుతుంది. బిరుసెక్కుతుంది. ముఖ్యంగా

ప్రజాకవిత్వానికి యిది దుర్గతి. ఉదాహరణ కావాలంటే తెలంగాణా పోరాట కాలంలో యాదగిరి రాసిన 'నైజాము సర్కారోడా' ఎన్నెన్ని రూపాంతరాలు పొందలేదు? ఎవరో రాసిన 'బండెనక బండిగట్టి' ప్రతాపరెడ్డికి నైజాముకి వర్తిస్తుంది గదా! మధ్యయుగాల యూరప్‌లో శిల్ప వృత్తులకు చెందిన వారి వస్తువుల మీద శిల్పి పేరుండేదికాదు-తాత్వికార్థంలో నేగాక ఆర్థికంగా కూడా పెట్టుబడి దారియే 'వ్యక్తి'ని సృష్టించింది. మస్థితికి తెచ్చింది. సంహరిస్తోందిప్పుడు తన అంతిమ వ్యవస్థలో 'బ్రేండ్ మార్కు'ల యుగంలో జీవిస్తూన్న మనం మళ్లీ 19వ శతాబ్ది చివర విలియమ్ మోరిస్ లాంటి వాళ్లు కోరినట్టుగా మధ్య యుగాలకు తిరుగు ప్రయాణం కట్టలేకపోవడంలేదు. 'ఆధునిక' మనదనే పెట్టుబడిదారీని కాలితో తోసేసి నూతన ప్రజాస్వామ్య కాల్ని సోషలిజాన్ని చేరబోతున్నాం. 'అనామధేయత్వం' (Anonymity) రావక్కర్లేదు గాని, 'సార్వజనీనత్వం' (Universitity) వస్తేబాగు-చీనీ భాషలో White haired Girl (తెల్లజుట్టుపిల్ల) రాసిందెవరు? ఇదిగో గద్దర్ పాట సరిగా యీ బాటవెంబడే పోతూంది. రాసింది రాసినట్టుగానే ఉంటూందా? ఇక్కడ పాడింది మరో క్షణంలో అదేలా వినిపిస్తూందా? ఇప్పుడు రాసిపాడింది, కొంతకాలం తర్వాత అలాగే వుంటుందా? భాష, యాస, వుపమానాలు, పాటువలు, వుదాహరణలు, ఎప్పటి కప్పుడు ఎక్కడి కక్కడ మార్పుచెందుతున్నాయి. ప్రజాకవితకు గల సార్వజనీనత కిదే లక్షణాలు. ఇవి దిద్దుబాట్లో, తిరగదోడడాలో 'ఫేర్‌కాపీ' తీయడాలో కాదు. స్లేటు ఫిరాయింపుదాలసలుకావు.'ఎప్పటి కయ్యది ప్రస్తుత....' రావతు వ్యవహారాలు కావేకావు మరి? ప్రాంతీయ, సాంతరిక అవసూసతం వైవిధ్యం యీ మార్పుల నపేక్షిస్తూ వాటి అవశ్యకతను నిర్ధయిస్తూంది.

గద్దర్ పాట ప్రతిదీ అతిముఖ్యం అయినవే అరాధక భావం నాకెవ్వరిమీదా లేదు-ఏ వ్యక్తికీ అర్పించుకోవటం కాదు-గద్దర్ పాటల్లో పునరావృత్తి (చెప్పిందే చెప్పడం) వల్ల కలిగే విసుగుదల నా అనుభవానికి రాకపోలేదు. వాటి నిడివి గురించీ నాకు అభ్యంతరం వుంది-కొన్నికొన్ని పాటల బాణీలు నాకు అంతగా నచ్చలేదు బాణీ విషయంలో అంత పట్టింపులేకున్నా మహాళాగా పెద్దగా వినిపిస్తాయని నాకు నేను సమాధానం చెప్పుకుని సంతృప్తి చెందినా, వాటి మూలంగా చెడువచ్చే నష్టాల్ని దప్పుల్లనీ విని విని వాటి ఆకర్షణ శక్తికి పోసుపోయి గద్దర్ లాంటి ప్రలోభంచెందుతున్నారా అని ఒకప్పుడు అనుమానం వేస్తుంది-ఇంకొక ఫిర్యాదు నాది యేమిటంటే 'యేలరా ఈ మాదిగ బతుకు' లాంటి పాటల ఆలాపనతో గద్దర్ చూపించవలసిన శ్రద్ధ చూపటం లేదేమోననేది. "యేలరా" అని ఎక్కువ వ్యవధి ఇవ్వకుండా "ఈ మాదిగ బతుకు" అనేది వెంటనే దరువేస్తూ "యేలరా యీ మాదిగ బతుకూ / కొట్టుకున్న దొరకదురా మెతుకు" అని పాడుతున్నారు-"యేలరా" ను బాగా సాగదీసి ఆ మూడక్షరాల మాటలో బాధనూ, ఆక్రోశాన్ని, దైన్యాన్ని, నిస్సహాయస్థితినీ, ఎంతగానైనా పలికించే అవకాశం వుండి కూడా, దాన్ని పూరాగా వాడుకోవటం లేదు-పాటగాణ్ణి కాకున్నా శ్రోతను గనక ఫిర్యాదు చేసే యీ హక్కు నాకుంది.

గద్దర్ పాటల్లో వైవిధ్యం ఆశ్చర్యకరం-గజ్జెంగు వాళ్లెక్కడ సాయిబాబా ఎక్కడ? మాదిగ లెక్కడ, దొరలెక్కడ? ప్రాణ త్యాగ లెక్కడ, అమీనోళ్లెక్కడ? లచ్చుమమ్మలెక్కడ? దొరలెక్కడ? వస్తువు లోనేగాదు భావంలోనూ వైవిధ్యమే-'లాల్‌సలామ్' ఆలాపన గర్జన దాని చరణాలు అమర వీరుల రక్తారుణ చరణాలు-దాని ముగింపు తెగింపుతో గూడిన ప్రతిజ్ఞ. 'సాయిబాబా' పాటలోని హాస్యం వికారకరికాదు."వద్దే రోషమున్నది మేము" ప్రారంభం వరకు సాధారణం పరిసమాప్తం వరకు

అసాధారణం. నీరసంగా నడిచి నిరాశ ముగిసించే పాటలు గద్దర్ మార్కు పాటలేకావు. అలుపుసొలుపుల్లేని నిరంతర పోరాటం చివరిగెలుపు. గద్దర్ మార్కు పాటల పరమార్థం.

సికిందరాబాదు కావల ఒకానొక కుగ్రామంలో 'హీన' పరిస్థితుల్లో పుట్టి, దమనాలతో పాటు జనం పాటలను గూడా తాపించిన కన్నతల్లి ఒడినుంచి బడికివెళ్ళాక కేరుతూ తుళ్ళుతూ వచ్చిన ఒక 'వీరగాడు' విఠలుగా' చెవులు కోసుకునేంత పిచ్చిగా పాటల వేటలోపడి భజన సంఘాలనీ, మరొక టనీ అంతరాలెంచి మరి గట్టుకోక, గాత్రాన్ని అదుపులోకి తెచ్చుకున్న ఎంత కాలానికో మతాన్ని, కులాన్ని దాటుకుని వాటిసంకుచిత విషతత్వాలను విరుచుకుని చివరకి "జననాట్యమండలి" సెన్నిరిలా లభించాడు. దేశపర్యటనలో పోగత్తలేగాదు-కరతాళ వేట్లూ అందుకున్నాడు-జనం నుంచి ఎంతటి అభిమానం సంపాదించుకున్నాడో, జనం కంటకులనుంచి అంతవిద్వేషాన్ని అనుభవించాడు. ఇలా దాటుదెబ్బలూ, పుళ్ళు పడుతూ, అనారోగ్యాన్ని శ్రమని ఆపాస్తూ, దేశాన్ని పాటల చేతులతో చుట్టేశాడు. ఇంత ప్రసిద్ధివచ్చింది గదా అని పొగడుమోతుకాలేదు-సినిమాలో కనిపించినా, పాట వినిపించినా, వెనకటి ప్రజానాట్యమండలి ప్రముఖుల్లో అనేకుల్లా పెంకితెక దుత్తరతో లైటల్ప దుగ్గతో మరి మాయాలోకమైన సినీమాయాలోకానికి ప్రయాణం కట్టలేదు. మురికిమొగాల పసికళ్ళు, దొక్కల దడదడం, పీలగొమ్ములు, దిక్కు లెత్తిన కాయలుగాచిన చేతులు అరిగి పగుళ్ళుబారిన కాళ్ళ జనాన్ని విడిచి నానా తంటాలతో మావవ్వులతో సహాద్యులతో దోపిడిదార్ల తనాలతో చెప్పుడు మాటలతో చాడీలతో, కొండెంతో శారాపణాన్ని చేదుకోవాలని తహ తహ చూపలేదు. వెనకటి వారిలో ఒకరిలా తన వేళ్ళను మరచి గతాన్ని రోసి గండపెండేరాలూ బంగారుంగరాలూ తొడగాలనుకోవడంలేదు.

గారడీ జరుగుతూంటే అక్కడరాము - కొంపా గోడూ పోయిన ఆడాళ్ళు రోజంతా నగరంలో నిరసన ప్రదర్శన చేస్తుంటే వారి వెంటరాము. కొత్త పంట పలుపులల్లు పిలిపించిన వారివద్ద ఉష్కరుగారాము - బహిరంగ సభల్లో రాము, వీధుల్లో బృందగానాల్లోరాము - అలా ఎప్పటి కప్పుడు మారాకు వేస్తూ జనంనుంచి స్వయంగా వేరుస్తూ, రోజులు, వారాలూ వారి యిళ్ళలో వుంటూ తింటూ, తాము పాత్రై, వాళ్ల పాత్రై, గద్దర్ అక్షరాలా జనం బిడ్డయ్యారు - జనం కలంలో పాటల నాయకయ్యారు - ప్రజా కళలకు నమూనా అయ్యారు - పోరాట సాహిత్య సంప్రదాయానికి నమూనా అయ్యారు. విప్లవోద్యమంలో సాంస్కృతిక రంగానికి మారు పేరయ్యారు.

జీవిత కాలంలో కథా పురుషులు (లెజెండరీ పర్సనాలిటీస్) కాగలిగిన వాళ్లు బహుకొద్దిమంది - వారిలో గద్దర్ సాహిత్యరంగంలో ముందు వర సలో ముమ్మందు నిలిచాడు. సంకలనాలకు మించినకవి. సన్మానం పైకెది గిన కవి - అవానికి రతయాత్రలకూ గండిపి పూడుస్తున్న కవి.

గద్దర్ పాటల పుస్తకానికి యీ మాటలు రాయడం నా భాగ్యం.

—కె. వి. రమణారెడ్డి

కావలి
8-2-'81

# లాల్ సలామ్

లాల్‌సలామ్ లాల్‌సలామ్
లాల్‌సలామ్ సలామ్
లాల్‌సలామ్ సలామ్
లాల్‌సలామ్ సలామ్ ॥లాల్॥

భూమికొరకు భుక్తికొరకు
మనదేశ విముక్తి కొరకు
సాగే ప్రతిపోరులోన
సాహసులై పోరాడిన
విద్యార్థి వెలుగులార
వీరులార శూరులార
కోట్లాది శ్రమజీవం
లాల్‌సలామ్ లాల్‌సలామ్ ॥లాల్॥

హింసించే దుష్టులను
ధ్వంసించగ పిడికిలెత్తి
దోపిడి గుండెలలోన
బాంబులయి పేలినట్టి
ప్రజాయుద్ధ పంథాకు
ప్రాణమై వెలిగినట్టి

కామ్రేడా రాజారాం
అందుకో లాల్ సలామ్
భుజంగమా బాలక్రిష్ణ
అందుకో లాల్ సలామ్
కిశోరమా దుశ్యంతు....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

గుండాలను గడ గడ గడ
వణికించిన మహోద్యమ
కాంగ్రెస్ అన్యాయాలను
అంతించిన అగ్నికణం
నవసమాజ వెలుగులోన
సాగిన ఓ బాటసారి
వెయ్యి కత్తిపోట్లకైన
చలించని వీరుడా
అమర వీర జార్జిరెడ్డి....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

తెలంగాణ పోరునందు
వీరనారి వలె నీవు
వందారి విద్యుం వలె
నీ ఊరే ప్రజా పోరు
నీ రక్తం తరంగాల
ఊపిరులే ఉద్యమాలు
త్యాగాల బాట లోని
ధన్యత నొందిన చెల్లి

చెల్లి ఓ స్నేహలతా....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

చదువంటే ఉద్యమమని
ఉద్యమమే జీవితమని
ఉన్నత విద్యను చదివి
ఉన్నత శిఖరాం తెసిగి
దోపిడిపై దండెత్తి
విప్లవాల బాట నడిచి
బాట కొరకు నిండు బ్రతుకు
బలిచేసిన అమరవీర
విద్యార్థి చరితలోన
సదా వెలుగు ఎర్ర జ్యోతి
అమర వీర జనార్దనా....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

మూమూగు పీస మంచె
విషం తెలుసుకున్నవాడ
విషం తెలిపి పోరన్నల
ధనం కలిపి నడిచివోర
జాతివలె వెయ్యేళ్ళు
విలువలేని బ్రతుకుకన్న
ప్రజల కొరకు పోరులోన
వొరిగి వట్టి విలువ మిన్న
వేలాది యువకులలో

నవరక్తం ఉడికించిన
ఎర్రపూల వనం కొరకు
నెత్తురులే చిందించిన
మురళీ మోహనరెడ్డి....
అందుకో లాల్ సలామ్... ॥లాల్॥

విద్యార్థి యువకులలో
ఉద్యమాల ఊపిరిలో
ఊపిరిలో ప్రాణంలో
విప్లవాల గానంలో
అడుగడుగున పోరాటం
విప్లవాల ఆరాటం
అందుకున్నావా శిఖరం
దాని పేరే నీ త్యాగం
అమరవీర సుధాకరా....
అందుకో లాల్ సలామ్ ... ॥లాల్॥

దాసులాంటి తుర్రవాడ
చాల చిన్న పిల్లవాడ
పెద్దలనే మించినోడ
పేదలతో నిలిచినోడ
ఆగ్రహంతోనె పోరు
ఎర్రజెండ ఎగరేసిన
ఎర్ర జెండ కాంతులీన
నింగిలోకి ఎగబ్రాకిన
అమర వీర ఆనంద్రావు....
అందుకో లాల్‌సలామ్.... ॥లాల్॥

తిరుపతిలో విద్యనేర్చి
తూర్పు విప్లవం నేర్చి
చదువులకు స్వస్తి చెప్పి
ప్రజా సమర మందు దూకి
రేణుకుంట కొండల్లో
లావాలా రగిలి రగిలి
చిరునవ్వుతో ప్రజలకొరకు
ప్రాణాలను బలిచేసిన
రాళ్ళసీమ రత్నమా....
నాగరాజ లాల్ సలామ్ ... ॥లాల్॥

ఉస్మానియా ఇంజనీరింగ్
కళాశాల విద్యార్థి
విద్యార్థి ఉద్యమం
ఆరిపోని వెలుగు జ్యోతి
విద్యార్థి నాయకుడా
ప్రజాపోరు వారసుడా
తుపాకులను గేలిచేసి
గర్జించిన వీరుడా
జంపాల ప్రసాదుగో....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

నీ రక్తం నీ త్యాగం
కాను కాదురా వ్యర్థం
నీ శక్తి నీ యుక్తి
విద్యార్థుల సమశక్తి

నీ మార్గం జనమార్గం
యువకుల కది ఆదర్శం
భూస్వామ్య వర్గాంతు
ఏమాపే పిడిబాకు
అమరవీర శ్రీహరి....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

న్యాయశాస్త్ర విద్యను
మధ్యలోనే వదిలేసి
జనుల మంచి ఏరికోరి
కష్టాలను కోరుకొని
చిత్రహింస లెన్నిటినో
విప్లవంగ ఎదుర్కొని
నమ్మిన సిద్ధాంతానికి
నిండుప్రాణ మిచ్చినట్టి
అమరుడ నార్సింహారెడ్డి....
అందుకో లాల్ సలామ్.... ॥లాల్॥

# సిరిమల్లె సెట్టుకింద

సిరిమల్లె సెట్టుకింద లచ్చుమమ్మో
లచ్చుమమ్మా
పిలబోయా కూర్చున్న పెందుకమ్మా
ఎందుకమ్మా ||సిరి||

మోకాళ్ళ మట్టూకు
బురదలో దిగబడి
ఎడ్డోలె ఎనుకకు
ఒక్కొక్క అడుగేసి
అయ్యో! నాట్లేసి నాట్లేసి
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నీ నడుమూలె యిరిగేన
లచ్చుమమ్మో లచ్చుమమ్మా - ||సిరి||

కాల్లా గడుపులు పొక్కి
దొరకు గొయ్యాబోతె
వారిమోపు ఎత్తుకొని
వీర వీరా నడుసంగ
అయ్యో! కాల్జారి పడ్డావ
లచ్చుమమ్మో లచ్చుమమ్మా

ఏ కాల్దేయి యెరిగింద
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥సిరి॥

నెత్తంత పూసించి
రయికంత చినిగింది
కొత్తది కొనపీకి
పైసాలు లేవాయె
అయ్యో! కుంచి పిల్లలుగట్టి
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నువు కూలికి బోయినావ
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥సిరి॥

పాసిపోయిన బువ్వ
మాడిపోయిన గట్క
వరిగంజి పోసుకొని
సప్పరే మింగుతే
అయ్యో! కన్నదేవుడు ఎట్ల
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నీ డొక్కంత గుంజింద
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥సిరి॥

గాడ్పొచ్చి గుడిసంత
గాలికెగిసి పాయె
చలికాల మొచ్చింది
పానసింపులు లేవు
లోంత గుడుసాపన్న

పొర పేల్కుడ లేవు
అయ్యో : దలికి వాణుకుడు బుడ్డి
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా
నీ పండ్గోడు వచ్చిండా
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా ॥పిరి॥

ఆకలికి పోర గాండ్లు
అల్లాడి పోవంగ
అన్నారెడ్డికి మన్వు
తొన్న కొయ్యబోతె
అయ్యో ; తొన్న కొయ్యా దిగి
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా
నీ కాలంత అపింద
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా ॥పిరి॥

ఏనె గుండ్ల కింద
వవుకారి గుడ్డెం
ఎరువు అల్లాబోతె
ఎఱ్ఱశేలు గరిపి
అయ్యో : పోట్లు పంటాలెత్తి
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా
నువ్ పొంపంత బొర్లితివ
ఉయ్యమమ్మో ఉయ్యమమ్మా ॥పిరి॥

దసర పండుగ వాచ్చె
దమ్మిడీ లేవాయె

దీపావళి వొచ్చె
దీపమే లేదాయె
శివరాత్రి వొచ్చింది
ఉపాస ముండాలె
నీ బతుకంత శివరాత్రి
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నీ బతుకంత అమవాస
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥సిరి॥

ఏకర్మ మనకోని
ఏడుపాయలెల్లంగ
గావారమనకోని
నాచార మెల్లంగ
అయ్యో! తొవ్వలో దొంగలు
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నీ బువ్వ గుంజాకొనిర
లచ్చుమమ్మో లచ్చుమమ్మో ॥సిరి॥

పక్కింటి పోచమ్మ
ఎదుకింటి ఎల్లమ్మ
ముందింటి ముత్తమ్మ
ఇరుగింటి ఈరమ్మ
కూతోల్ల కందరికి
కూడు దొరకాలని
కొమిరెల్లి కొండల్ల
లచ్చుమమ్మో లచ్చుమమ్మా

వాళ్లు కొలిమి రాజేస్తను
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥పరి॥

ఎన్నాళ్ళు ఏడ్చేవు
ఎంతాని ఏడ్చేవు
ఏడ్చినా తూడ్చినా
ఏమి సాధించేవు
పిశోటి చెల్లెండ్లు
పీసాటి తమ్ముళ్లు
ఎర్రదండులో చేరి
ఎత్తిండ్రు కొడవండ్లు
కొడవండ్లు నూరుకొని
లచ్చుమమ్మో లచ్చుమమ్మా
నువు తూలిరంగులో కలవు
లచ్చుమమ్మో లచ్చుమమ్మా ॥పరి॥

# కూలోల్ల పిల్లా!

ఊరు సంగతి చెప్పు
పేరు పొలిమేర చెప్పు
పాపి పోతివె పిల్లో....
నా కూలోల్ల పిల్లా ||ఊరు||

పామునల్లు దాన
పక్కాడి గుసముసాప
రామా నక్కాని రూపు
పెంచుకూని సూపు
ఎంతు పోతివె పిల్లో....
నా కూలోల్ల పిల్లా .. ||ఊరు||

కోపు తట్టలు మోసి
కంప మోపులు మోసి
కాయ కష్టం చేసి
కలో గంజో తాగి
ఎక్కడ పోతివె పిల్లో....
నా కూలోల్ల పిల్లా.... ||ఊరు||

వత్తేమన్నవు నీవు
వల్లటోపిన వంట
గణవరన్నవు నీవు
గంటిటోపినవంట
థావ్కారన్నవు నీవు
బువ్వ బెట్టిన వంట
దారి బుద్దే పిల్లో
నా కూలోల్ల పిల్లా.... ॥ఊసు॥

పోలీసోల్ల వొచ్చి
పట్టి గుంజకపోయి
టేశనోల్ల అడుగు
దాదా చెప్పమాని
విప్పి గొట్టిన గాని
విప్పి తిరిన గాని
అంత చెప్పిన గూడ
ఇంత చెప్పలేదు.
ఎంత ధైర్యమె పిల్లో....
నా కూలోల్ల పిల్లా.... ॥ఊయు॥

కూలిరాజ్యం కొరకు
కోటి బాధలు పొంది
సుత్తె కొడవలి జెండ
ఎత్తి పట్టుకోని
మన్వ కలలు గన్న
కూలి రాజ్యం లోనా
కలుసు కుందమె పిల్లో ....
నా కూలోల్ల పిల్లా.... ॥కలుసు॥

# గ్యాంగోల్ల పాట

గ్యాంగోల్లమంది మేము బాబు
అయ్యో గరీబోల్లమంది మేము బాబు
మా రక్తమంత ధారపోసి
రైలుపట్టా వేస్తాము ||గ్యాం||

గోసలేదు గుడిసెలేదు
కుంటకింద గుంటలేదు
అవ్వఅయ్య కూడబెట్టిన
ఆస్తిలేదు పాస్తిలేదు
సద్ది కట్టుక పోదమంటే
సద్ది పేల్కలేదు మాకు ||గ్యాం||

పొద్దు పొద్దున మేములేచి
సద్దిబొడ్డి సద్దిగట్టుకోని
గడ్డపార అడ్డపార
భుజంమీద పెట్టుకోని
బీటువంటి ఇనుపతట్ట
నెత్తిమీద ఎత్తుకోని
ఇరవై కిలోల బరువు
మొత్తుకుంట మోసుకొస్తె

లారీపమీద దొరవత్తే
రై మమీద రేవాని
గై రాజదేవి
మాగంటిలో మన్నేపినాడు ॥గొ్టం॥

ఎంతకాలం వచ్చెనం పెకాలు
మాగుండె తెంపి పోలాయి బాలు
కాళ్లకింద కంకరంత
నిప్పులయ్యా మంటబట్టె
చేతిలున్న గడ్డపార
మర్ర మర్ర కాలబట్టె
భుజం మీద ఇమవత్తె
బగ్గు బగ్గు మనబట్టె
కిందినుండి మీదిదాక
మీదినుండి కిందిదాక
కత కత కత కాలుతుంటె
కుత కుత కుత ఉడుకుతాము ॥గొ్టం॥

ఆరునెల్ల కొక్కపారి
మేము కొత్తగ కాలుపెక్కుతాములాలు
పర్మనెంటు కొలువులేదు
పాసులేదు పీసులేదు
డ్యూటీమీద చంద్రన్న
రాజన్న రామన్న
బండికింద పడిపోయి
బొగ్గుబొగ్గు ఐనారు

బతుకుకే గ్యారంటీలేదు
కొలువుకేడ గ్యారంటీ ॥గ్యారం॥

పనిచేసెటోడు ఒక్కడైతె బాబు
పనిసూసెటోల్లు ముగ్గురైరి బాబు
దొరలంతెవరు చెప్పలేమబాబు
మాట చెప్పరాని తిప్పలొచ్చెబాబు
చెమను కత్తిరియ్యాలె
చెట్లు నాటెయ్యాలె
బానల్లు తోమాలె
బట్టలుతికెయ్యాలె
దొడ్డంత ఊడ్వాలె
దొరలసేవ చెయ్యాలె
గ్యాంగోల్ల బతుకులన్ని
గరీబోల్ల బతుకులాయె ॥గ్యారం॥

చుక్కచుక్కచుక్క మారి
లోకలెనుక లోకలొచ్చె
గువ్వగువ్వగువ్వ మారి
గూడ్సువెనక గూడ్సువచ్చె
ఏనుగుమోత పెట్టుకుంట
ఎక్స్‌ప్రేసు బండివచ్చె
బండిపేల ఊపిపోయె
బాతులాగ దూసుకొచ్చె
బావన్న తలపగిలి
బతుకు సాలించినాడు ॥గ్యారం॥

గ్యాంగోళ్ల బతుకులొద్దు బాబు
మాకు గనిలోళ్ల బతుకులొద్దు బాబు
పట్టీకట్టలై తిత్తాము
మంటలై లేస్తాము
పీలు పలుగులై తిత్తాము
బాకులై మెరుస్తాము
కూలిరాజ్యం వొచ్చేదాక
రైతురాజ్యం వొచ్చేదాక
గ్యాంగోళ్ల మందరాము
గన్నులై మోగుతాము ॥గ్యాంగ॥

# కల్లుముంతో మాయమ్మ

కల్లు ముంతో మాయమ్మా -తల్లీ....
నిన్ను మరువ జాలనే
కల్లు ముంతో మాయమ్మ
పకోడీలు కబాబులు పక్కనుంచె పాలు తల్లి ॥కల్లు॥

గంజి గట్క తినేటోన్ని గరీబోన్ని తల్లి
మాయ మర్మమెరుగనోన్ని మనసుండ నమ్మేటోన్ని
లోకజ్ఞానోన్నిగాను దొంగలెక్క దాగలేను
లెక్కబెట్టి పైసలిచ్చి నిన్ను తాగుతనె తల్లో ॥కల్లు॥

సొక్కంమాలు నాకొక్క సుక్క దొరకాదె
కల్లు దుకాన్లల్ల పిప్పు కల్తిదాని పైలావే
గుల్బారం నీలోగలిపి నన్ను గుమాంచుతారే
లంకపిండి చెక్రేసు అడీ ఇడీ ఏదేదో
అంతా నీలో కలిపి నన్ను దోచుతరె తల్లో ॥కల్లు॥

సారాపెట్టి చిన్నమ్మా - చిన్నమ్మా ....
నిన్ను విడువజాలనే
సారాపెట్టి చిన్నమ్మ ॥సార॥

నిన్ను నమ్ముకుంటెగాని నిషారాదే నా తల్లి
నిషాలోన నేను చాల ఖుషీగుంటానే

రేపటిపూట ఫికరు మరచిపోతవే తల్లి
అప్పులోని బాధమరచి పోయగుంటనే తల్లి
పొద్దంతా చేస్నకష్టం మరచిపోతవే తల్లి ॥పారా॥

లార్డీలు పెట్టిబతికె లద్దికోరుకుసూ గాను
మంది కొంపలు ముంచే ముండకొడుకుసూ గాను
ఆటపిల్లలునోస్నివి అన్నదమ్ములునోస్నివి
అప్పులెగ గొట్టినోస్ని పుట్టెడప్పులనోస్ని
చెమటోర్చిన పైసంతో నిన్ను దాగుతనె తల్లో ॥పారా॥

సర్దులపిల్లో గుడుంబ - పిల్లో....
నిన్ను యేసుకుంటనే
సర్దులపిల్లో గుడుంబ ॥సర్దు॥

అవ్వతోడయ్యతోడు నిన్ను వదలనే పిల్లో
బువ్వ లేకున్నాగాని నువ్వే నాతోడు పిల్లో
దూలిపేటా నీ తల్లిగారే పిల్లో
తల్లిగారింటికాడ నీ పేరు గుడుంబనే
మా బస్తిలో నిన్ను జానుకంటరే పిల్లో ॥సర్దు॥

నిన్ను దప్ప మొగోడింక పుట్టలేడే పిల్లో
నిన్ను తాగినోడు మల్ల మరువలేడే పిల్లో
ఆవకారోనికి నువ్ అత్తబిడ్డవే పిల్లో
పోలీసోనికి నువు పొట్టగంతవే పిల్లో
ఈ రాజ్యమేలె సర్కారుకు మారు పేరువే పిల్లో ॥సర్దు॥

ఏ విషయుంది నేను విటం తెలుసుకోలేదే
చిన్నవే నావోళ్ళను కలుపుకున్న పిల్లో
ఊనోళ్ళ గుట్టంత తెలుసుకున్నవే పిల్లో
నువ్వార్డే నా తల్లి చిన్నమ్మ నువ్వార్దు
ఓ పిల్ల గుతంబ నువ్వార్డే పొద్దు
వారక్తం పేర్పెలోళ్ళ రక్తం దాగుత పిల్లో ....

# నా కూలినాలన్నాలు.

నా కూలినాలన్నాలు
బావుల్ తొవ్వంగో భారతి కిరియాల
బావుల్ తొవ్వంగో ,,
బాయి బాయికేనేను
బతుకమ్మ పాటో ,,
బతుకమ్మ పాటో ,,

నా కూలినాలన్నాలు
మోటల్ గొట్టంగో భారతి కిరియాల
మోటల్ గొట్టంగో ,,
మోట మోటకు నేను
దండరోరువో ,,
దండరోరువో ,,

నా కూలినాలన్నాలు
పిల్ల గట్టంగో భారతి కిరియల
పిల్ల గట్టంగో ,,
గట్టా గట్టాకునేను
గమ్మనోడువో
గమ్మనోడువో

2.9.61.

నా కూలివాలన్నాలు
వారముల చెక్కాంగో                భారతి కిరియాలం
వారముల చెక్కాంగో                ,,
వారము వారముకు నేము
పార నాదునో                ,,
పార నాడునో                ,,

నా కూలివాలన్నాలు
దుక్కాల్ దున్నాంగో                భారతి కిరియాల
దుక్కాల్ దున్నాంగో                ,,
దుక్కా దుక్కాకి నేము
మొక్క నాదునో                ,,
మొక్క నాడునో                ,,

నా కూలివాలన్నాలు
కోతల్ గాయ్యాంగో                భారతి కిరియాలం
కోతల్ గాయ్యాంగో                ,,
కోతా కోతకు నేము
కారవ లాదునో                ,,
కారవ లాదునో                ,,

నా కూలివాలన్నాలు
కట్టల్ గట్టాంగో                భారతి కిరియాలం
కట్టల్ గట్టాంగో                ,,
కట్టా కట్టాకు నేము

పంటా పాడునో ,,
పంటా పాడునో ,,

నా కూలినాలన్నాలు
కుప్పల్ గొట్టంగో భారతీ కిరియాం
కుప్పల్ గొట్టంగో ,,
కుప్పా కుప్పాకు నేను
రాశి పాడునో ,,
రాశి పాడునో ,,

నా కూలినాలన్నాలు
బండ్లా నింపంగో భారతీ కిరియాం
బండ్లూ నింపంగో ,,
బండీ బండీకి నేను
బండిరుసు పాడో ,,
బండిరుసు పాడో ,,

నా కూలినాలన్నాలు
కత్తూలెత్తంగో భారతీ కిరియాం
కత్తూలెత్తంగో ,,
కత్తీ కత్తీకి నేను
కోర పాడునో ,,
కోర పాడునో ,,

నా కూలినాలన్నాలు
దండుల్ చేరంగో భారతీ కిరియాం
దండుల్ చేరంగో ,,
దండూ దండూకు నేను
ఎర్ర జెండ పాడునో ,,
ఎర్ర జెండ పాడునో ,,

# వొడ్డెరోల్లం!

వొడ్డెరోల్లమండి మేమూ
ఇన్నొల్ల గుడ్డిగా బతికినా
ఎడ్డోల్లం....  ॥వొడ్డె॥

మా కండబలం చూపితేనే
కొండలు పిండైపోవు
బండమీద కూసుంటే
ఎండైన వెలిసిపోవు....  ॥వొడ్డె॥

ఎండలో మా తనువు కాలి
మాగిన పండైనాది
అరికాళ్లు కాలి కాలి
రాళ్లైపోయినాయి
చేతులన్ని కాయగాసి
కత్తులైపోయినాయి....  ॥వొడ్డె॥

పొడిసిన పిల్లమండి
పాపమన్న తల్లిదాక
కూడుకు పొద్దు మంది
మాడుడు గూకే దాక

కొంతతోని సాము చేసి
తిండి లేక చస్తాము.... ॥వాడ్డె॥

చేతికందిన కొడుకు
ఉర్కపెట్టి కాలిపోతె
కాంట్రాక్టరు కాళ్లమీద
గొల్లున పడి ఏడిస్తే
దావుకు నూరప్పిచ్చి
వచ్చేదాక తిర్పుమనే.... ॥వాడ్డె॥

కాంట్రాక్టరు కెదురు జెప్తె
కండ్లెర్ర జేసుతాడు
పైన పైన లెక్కడిగితె
పనికి రాకు పొమ్మంటడు
అమీన్ సాబుకు జెప్పి
షాక్ కటీలేయిస్తడు.... ॥వాడ్డె॥

మూడేండ్లకు ఐదేండ్లకు
ముక్కు మొకం తెలియనోడు
దండాలు పెట్టుకుంట
కొంత మీదికొస్తాడు
అయ బాయి అనుకుంట
అనుకుని కూసుంటడు
కులపెద్దా ఇంటికెళ్ళి
ఓట్లన్నా అని అడుగుతాడు
కల్లుకు ఒకనోటిచ్చి
ఓటు దెంగిపోతాడు .... ॥వాడ్డె॥

కాళ్లిరిగి చేతులిరిగి
వచ్చినోళ్ల లెక్కలేదు
కాళ్ళుతెగి కండ్లుచితికి
రక్తం చిందనిరోజు
రాతలోనె రాసిలేదు .... ॥హొద్దె॥

గుత్తపట్టిన దొరోడు
కొత్తమేడలెన్నో గట్టె
కాలిమడక వొచ్చెడోడు
కాళ్లమీద రావట్టె
మా బతుకులు ఏందోగాని
మాకే అర్థం గాదు
గరియా పుర్సతు లేదు
గవ్వ అమ్దానిలేదు .... ॥హొద్దె॥

నేటి నుంచి మా బర్కలు
కొంతల్లో పెట్టరోము
మా గన్నులా మా మత్తెలు
చింత మీద ఆశలేవు
ఇందాకా మము దోచిన
మాయమ్మా నోయమ్మా ఇందిరమ్మా
ఏ బంగం గుండెల్లో
బిర్నాలై పేలుతాము .... ॥హొద్దె॥

# ఎత్తినాడే ఎర్రజెండా !

ఎర్రెర్రని కొండల్లో
తెలంగాణ గుండెల్లో
ఎత్తినాడే ఎర్రజెండా
జగదీషు
ఎత్తినాడే ఎర్రజెండా
జగదీషు ॥ఎర్రెర్రని॥

ముదుగు చుట్టూ అడవుల్లో
నల్లగుట్ట కొండల్లో
ఎత్తినాడే ఎర్రజెండా
జగదీషు ॥ఎర్రెర్రని॥

తమిళనాడులో పుట్టి
వరంగల్లులో పెరిగి
వరంగల్లులో పెరిగి
హోటల్ వర్కర్ గ బతికి
వొరిగినాడే పోరులోన
జగదీషు ॥ఎర్రెర్రని॥

ఊరూరా పేదప్రజలం
పోరునకు పసిగొల్పుతు

పొత్తికడుపులోన
కత్తులాను దోపుకోని
ఎత్తినావే ఎర్రజెండా
జగదీషు ॥ఎర్రెర్రని॥

బాంబులా సంచివెమొ
భుజముపై వేసుకోని
కష్టాలను కోరుకోని
కమ్మినిప్పు కొత్తెలుగై
ఎత్తినావె ఎర్రజెండా
జగదీషు ॥ఎర్రెర్రని॥

# మాయన్నా ఓ జీతగాడ

మాయన్నా జీతగాడ....
నాయన్నో జీతగాడ....

జీతముండి జీతముండి
జిమ్మిబాయెనా
మాయన్నా ఓ జీతగాడ
జీవి బాయెనా
మాయన్నా ఓ జీతగాడ ||జీత||

బాయిదొప్పి బాయిదొప్పి
బొక్కలిరిగెనా
మాయన్నా ఓ జీతగాడ
బొందకైతివా
మాయన్నా ఓ జీతగాడ

బండిగొట్టి బండిగొట్టి
కండ కరిగెగా
మాయన్నా ఓ జీతగాడ
కాటికైతివా

దుక్కిదున్ని దుక్కిదున్ని
రెక్కలిరిగెనా

మాయన్నా ఓ జీతగాడ
అరిపోతివా
మాయన్నా ఓ జీతగాడ

నారుతోసి నారుతోసి
నడుమువిర్గెనా
మాయన్నా ఓ జీతగాడ
నల్గిపోతివా
మాయన్నా ఓ జీతగాడ

ఒరంజెక్కి ఒరంజెక్కి
ఒరిగిపోతివా
మాయన్నా ఓ జీతగాడ
పిడిపోతివా
మాయన్నా ఓ జీతగాడ

చేమగాసి చేనుగాసి
చిన్నబోతివా
మాయన్నా ఓ జీతగాడ
చెల్లిపోతివా
మాయన్నా ఓ జీతగాడ

కంచెగాసి కంచెగాసి
కష్టపడితివా
మాయన్నా ఓ జీతగాడ
కన్ను మూస్తివా
మాయన్నా ఓ జీతగాడ

ఎడ్లుగాపి ఎడ్లుగాపి
బాదపడితివా
మాయన్నా ఓ జీతగాడ
ఏడ్పి ఛస్తివా
మాయన్నా ఓ జీతగాడ

కుప్పగొట్టి కుప్పగొట్టి
కుమిలి పోతివా
మాయన్నా ఓ జీతగాడ
కూలిపోతివా
మాయన్నా ఓ జీతగాడ

కళ్ళుతెరచి ఉన్నోళ్ల
ఆట చూడరా
మాయన్నా ఓ జీతగాడ
ఆలకించరా
మాయన్నా ఓ జీతగాడ

మా బిడ్డ గొడ్డండ్లకు
సానబెట్టరా
మాయన్నా ఓ జీతగాడ
చేతబట్టరా
మాయన్నా ఓ జీతగాడ

ఏ కష్టం చేసెటోన్ని
బుర్దల దొక్కురా
మాయన్నా ఓ జీతగాడ
బుర్దల దొక్కురా
మాయన్నా ఓ జీతగాడ

# ఏం బతుకులు మనయిరో

ఏం బతుకులు మనయిరో
అన్నలారా చెల్లెలార
ఏముల భాగ్యమ్మురో
అన్నలార చెల్లెలార ॥ఏం॥

ఉండనీకి గుడిసెలేదు
తుండలొక్క మెతుకులేదు
గుండెపోటు మండిపోతె
గుటకెడంత మందులేదు ॥ఏం॥

దారమంత చిక్కుదీసి
వారమంత మగ్గమేసి
చీరవేసి అమ్ముకుంటే
కూర కరము దొరకపాయె ॥ఏం॥

ఉన్నోళ్ళ బిడ్డలన్ని
ఎన్నెలోలె తెల్లగుంటె
దొరసాని వాళ్ళ బిడ్డల
మల్లెలోలె తెల్లగుంటె
గాడ్దిమోత చాకిరాయె
గడ్డిపోచ జీతమాయె

అడుక్కునే బిడుకులాయె
ఆకలి దీరకపాయె ॥ఎం॥

మన్నుదెచ్చి నానబోసి
పిండిపిస్కినట్టుపిస్కి
సాముబెట్టి పొట్టుపోసి
వారమంత బట్టి బెట్టి
కండలన్ని చిందుకొని
కుండలు కూజలు చేస్తే
పగిలిపోగ మిగిలినయి
దొరలంతె పనిపోయినయి
వొండుకుందామంటే పీటు
బువ్వకుండ లేకపాయె ॥ఎం॥

తిత్తిదెచ్చి కొలిమిబెట్టి
మత్తెగన్నుకొమక్కొచ్చి
దొరకొడవలి గొడ్డండ్లు
పొద్దంతా సానబెడితె
పుల్లెర బెట్టకపోయె
తొగ్గుడు పంపకపాయె
అప్పులకే తొ|ర్రబడితే
అన్నమేమి తింటావు ॥ఎం॥

తోళ్లు తొండాలు చేసి
దొరకు పకవ్ చెల్లించి
పెద్దమోరి చిన్నమోరి
పొద్దంత సాపుతేసి

వారవాడ దొరవాడ
వాసనలేకుంట ఊడ్చి
మురికి కాల్వ పక్క మువ్వ
ముక్కు మూర్గి చస్తావు ॥ఎం॥

రోజుకూలి చేయనీకి
చార్మినార్ ఫాక్టరిలోయి
విదురగాపి పీల్చుదాగి
నాగలేక కొలువుతేపి
పది యేండ్లు గడిపిపాయె
పర్మనెంటు కాకపాయె ॥ఎం॥

దిక్కులేని పెల్లెండ్లు
కూడులేని అక్కయ్యలు
భరతమాత లాడ్జిలోన
మాన మమ్ముకొవలోకే
అమీన్‌సాబు పట్టుకుని
లేనిపోని కేసుపెట్టి
జైలుపాలు చేసినారు ॥ఎం॥

ఆఫీసరు హనుమంతుకు
అడిగినంత లంచమిచ్చి
మంత్రికాళ్లు పట్టుకొని
పంతులు కొలువుకులోకె
పప్పుకూడు తింటపెట్టు
ఎప్పుడు అప్పులదాకె ॥ఎం॥

కన్నతల్లి పూవలమ్మి
కత్తిమి కాలేతీపిలా
మాటికి పదిహేనులెక్క
మాటి మాటి కవ్వుజేసి
పరీక్ష ఫీజులు కడితి
పగలు రాత్రి లాగదిని
ఫస్టు క్లాసు పాసైనా
కొలువులేదు కూడులేదు ॥ఎం॥

మన బతుకులు మారవీకి
మన ఎతలు తీరవీకి
అమ్మలార పెద్దలార
ఎత్తండి కొడవండ్లు
ఎర్రరాజ్య మొచ్చేదనుక
దించకండి కొడవండ్లు ॥ఎం॥

# వోలి వోలిల రంగ వోలి

వోలి వోలిల రంగ వోలి
చెమ్మ కేలిల వోలి ॥వోలి॥

ఏడబుట్టి ఏడబెరిగె
ఏడికొచ్చి ఏడవచ్చె
ఎవరి కొరకు వచ్చినారు
ఎవరి కొరకు వచ్చినారు
ఏ తల్లి కడుపు పంట వోలి
చెమ్మ కేలిల వోలి
కూలి తల్లి కంటిపాపవోలి
చెమ్మ కేలిల వోలి ॥వోలి॥

పట్టనంలో బుట్టినారు
పెద్ద చదువు చదివినారు
పల్లె పల్లె తిరిగినారు
మాలపల్లె కొచ్చినారు
గంటిగట్కా దాగినారు
గట్టుమీద పన్నారు
పాలికాపు కండలమ్మవోలి
చెమ్మ కేలిల వోలి

రైతుకూలి గుండెలమ్మవోరి
చెమ్మకేలిం వోరి ॥వోరి॥

కూలివారి బతుకు కొరకు
కాకెలోపి కదిలినోల్లు
తిడితె తిరగబడుతరమ్మ
కొడితె కొట్టి తీర్తరమ్మ
వారిపేరు ఉండెనమ్మ వోరి
చెమ్మకేలిం వోరి
ఊరిపెద్ద గుండెలదురు వోరి
చెమ్మకేలిం వోరి ॥వోరి॥

దోసుకునే దొరలంగుట్టు
పూవగుచ్చినట్టుచెప్పి
ముద్దు ముద్దు మాటలతో
బుద్దులెన్నో చెప్పువారు
సూడులంటె సూడులమ్మవోరి
చెమ్మకేలిల వోరి
సూడునంత బంటులమ్మవోరి
చెమ్మకేలిల వోరి ॥వోరి॥

మాదిగోల్ల మల్లన్న
పాకలోల్ల పాయన్న
మాలోల్ల మైసన్న
కురుమోల్ల కొమ్రన్న
బంటుడి లచ్చన్నతోటి
చెంచూ చంద్రన్నతోటి

పాపకింద పిళ్ళలాగ వారీ
చెమ్మకేళిం వారీ
పోవతేమొజేసిరమ్మ వారీ
చెమ్మకేళిం వారీ ॥వారీ॥

పట్టపగలె బిడ్డలాను
పట్టుకొని యెదినోల్ల
కమిలి పోయేటట్టుగొట్టి
కీలు కీలు విరిచిపెట్టి
లాగుల్ల తొండలిడిసిరోరీ
చెమ్మకేళిం వారీ
తిరొక్క బాధపెట్టిరోరీ
చెమ్మకేళిం వారీ ॥వారీ॥

కొడుకులాకు కండ్లుగట్టి
చిట్టడివికి తీసుకొచ్చి
చెట్లకు గట్టేసినారు
గన్నులు గురిపెట్టినారు
పిట్టలన్ని ఎగిరినాయి
పావురాలు రాలిపోయె
తూటమీద తూట పేల్చిరోరీ
చెమ్మకేళిం వారీ
తూర్పు ఎర్రబారెనమ్మ వారీ
చెమ్మకేళిం వారీ ॥వారీ॥

కన్నుదెరిసి కన్నుమూస్తె
కండ్లల్ల కదులుతుండ్రు

కాటదీసి కాయమేస్తే
కాళ్ళల్ల మెదులుతుండ్రు
పక్కనయిన కొడుకులమ్మ వోరి
చెమ్మకేళిం వోరి
ముక్కలల్ల కలిసిరమ్మ వోరి
చెమ్మకేళిం వోరి ॥వోరి॥

కొడుకులారా మిమ్ములాను
కండ్లగూడ మరసిపోను
బిడ్డలార మిమ్ములాను
బాధల్ల మరసిపోను
కసి దీర్చుకోపేకి వోరి
చెమ్మకేళిం వోరి
కాలమ్మ లౌకాము వోరి
చెమ్మకేళిం వోరి ॥వోరి॥

# దొరోడి పాట

రెక్క డొక్క నొయ్యకుంట
ముక్క చెమ్మ వొడవకుంట
బొర్రబాగ పెంచావురో దొరోడో
నీ పెయ్యంత మంత్రిత్తం దొరోడో ॥రెక్క॥

వడ్డిమీద వడ్డిలాగి
మారెక్కల బొత్తరంత
గడ్డాముల పేర్చావురో - దొరోడో
నీ నడ్డి విరగ దంతంరో - దొరోడో ॥రెక్క॥

కాళ్ళవేళ్ళ మొక్కంగ
పెండ్లికేమొ అప్పిస్తివి
అడ్డికి పావుపేరు
పత్తేమత్తింల గొంటివి
నత్తైమానా మొగావి - దొరోడో
నీ మత్తివరణ గొడకంరో ॥రెక్క॥

పోని పోనీలంటె
కాని కానీలంటె
మాపానమికే ముప్పయితివి - దొరోడో
నీ వనిబడితేనే మాకు సుకం దొరోడో ॥రెక్క॥

సాతంత్రం వచ్చిందని
సర్కారూ మనదేనని
ఏడేటా ఏకేమో
వొట్లేసి పెంప్తిమిరో వారోడో
నీ కాళ్లయుపుడు మొక్కనోల్లకు - దోరోడో
ఇంక కళ్ళుతెరిచి కదలినాము - దొరోడో ॥రెక్క॥

# కరువు పాట

ఒచ్చెరో
కరువొచ్చేరన్నా
కరువొచ్చి
కష్టమొచ్చేరన్నా ॥ఒచ్చె॥

తల్లికి పిల్లవకుంట
పిల్లకు తల్లవకుంట
గోడుగోడ పిల్లలెల్ల
గోడు గోడు మనుకుంట
మేకలన్ని మాడిపోయె....
వచ్చి పోయె రోగొచ్చె... ॥ఒచ్చె॥

వాన కాలమెల్లగల్చి
ఎండకాలం మైపాయె
మొగలు దిక్కు జూస్తుంటే
బుగులు బుగులుగా వస్తే

పాస్ప దయపు బిరకపాయె....
నప్పి బతికి వల్లాయె.... ॥ఒచ్చె॥

ఇత్తుప మిత్తిప్తమని
ఇత్తనాల దీసుకొచ్చి
కొత్త చెరువు కానపొంము
కోంద్రంతా తుకము బోస్తె
నేగులొచ్చి మొలకంతా....
మొదల్లకే ఎండిపాయె.... ॥ఒచ్చె॥

దిక్కొద్దుల గట్టుకోని
బిందిరు యిరువాల దున్ని
ఒక్కొకరం పావుగుంట
ఒట్టొడ్ల నల్లుకుంటె
పెద్దపోరి పూవలమ్మి
మందు నంచి దెచ్చిసత్తి
తుకంబోసి మూనాయె
ఒరిపేనుకే ఒట్టెమొచ్చె
పొట్టకొచ్చి ఒరిపేను....
వాడిపోయి మారిపాయె.... ॥ఒచ్చె॥

లక్కాపి గుద్దంలో
ఆద్దెకురం తోప్పులేస్తె
నిగ నిగమని తోప్పనేను
నిలువెత్తు పెరగవస్తె
తలజుట్టు లేసుకోని
తల తలమని మెరువవస్తె

రోగ్నేసిన మక్కజొన్న
రోకలంత కంకిపెట్టె
పాలు పోసుకునేటాల్ల
పరకపాయె వానసినుకు
కల కల కల మన్నపేను
గల గలమని మాడిపాయె
గుడ్డం కంట్ల బడితే
గుండె లవిసి పోబట్టె. ,    ॥ఒప్పో॥

కడిపె దంత కందిపేను
మానెడంత మినుమపేను
అడ్డెడంత అనపపేను
పోలెడంత పెసగపేను
కుంచెడంత కుసుమపేను
తవ్వెడంత నువ్వుపేను
నామ్ నిషాన్ లేకుండా
నాశనమై పాయె
పంటలన్ని పోయినంక...
పానముండి ఫలమేమి ..    ॥ఒప్పో॥

ఈత బతుకు ఎల్లకుంటె
ఇంమూర్లో బతుకొచ్చు
అన్నం దొరకక పోతే
మన్నుదిని సావొచ్చు
పసుల మొఖం జూస్తుంటే
పానమెల్లి పోవట్టె
కుడియెడమ బతాలోలె

నాగపెట్లు రెండుండే
కట్టిన ఆహారముండే
ఈనె బర్రె ఇంకొకటి
పిల్లి కూన కోడిపిల్ల
దోమతెరల నావురాలు
చేతులార గద్దలకు
అప్పుజెప్పి దినమొచ్చె .. ఒచ్చె।

పప్పు రాళ్లు నమ్మినోడు
తిప్పు రాళ్లు నమ్మడాయె
అప్పిచ్చిన సావుకారి
అలిష్తే అడగ వత్తె
బకాయోడు బాకీలోడు . .
బిందెలపై కన్నేసిరి ।ఒచ్చె।

మోతుబరి ఆసాముళ్ల
మిగిలింది ఏమీలేదు
ఎటు వెట్టి కూలిబతుకే . .
ఎట మనపై పోవట్టె ।ఒచ్చె।

కరువొచ్చిన రాకున్నా
దొరల కింత ఫికరులేదు
ఊరునంత మిం-గినోడు
ఉయ్యాల ఊగుతుండు
అప్పులు పప్పులిచ్చి
అరిగోస పెడుతుండ్రు

గరిసెలన్ని నింపుకోని
గద్దెక్కి కూకుంట్రు
కాగులన్ని నింపుకోని
కాల్లుజాపి కూకుంట్రు
కూలోల్ల కాపురాలు....
ఒంగాలని మురుస్తుంట్రు.... ॥ఓచెల్లె॥

దోచుకునే దొంగలంత
దాచుకున్నంత వరకు
దొంగలను కాపాడే
రాజ్యమున్నంత వరకు
కరువొచ్చిన కాలమైన
కూలివారి బతుకింతె
రైతుకూలి ఏకమయ్యి....
రణం చేసి తీరాలే.... ॥ఓచెల్లె॥

# అయ్యా నే సదువుకునా బోనే...

అయ్యా నే సదువుకునా బోనే
సదువుకున్న వానికన్న సాకలోడు మేలే ॥అయ్యా॥

కోటిద్దెలు కూటికొరకె
కూటికొరకె కోటిద్దెలు
కూడు బెట్టని సదువు
అవ్వలోడు సదువనే ॥అయ్యా॥

గొల్లోల్ల రామయ్య
గొల్ల బోయి నాయుడు
పెద్ద సదువు సదివినోల్లు
బుద్ధిమంతులమకోని
దరకాస్తు రాసుకోని
అమీన్‌సాబ్ కాడికా పై
అమ్మానమ్మ లేకుంటే —
పనికాదు పొమ్మనే —
తాలూకా పెద్ద దొర
తైసిల్‌దార్ కాడికా పై
మేజా కింద కొల్లెసి
మెల్లంగ చెయిజాపె

ఒంటెద్దు నమ్ముకోని
ఒకాలెక్కు వేసుకోని
నల్లకోటు న్యాయమూర్తి
చెయ్యి చాపినాడే ||అయ్యా||

ఫిట్టర్ కోర్సు చదివితే
పైట్టర్ కొలువు వచ్చె
పైట్టర్ కోర్సు చదివితే
ఎలక్ట్రీషన్ కొలువొచ్చె
థర్మామీటరు చూడరాని
థర్మారావు డాక్టరాయె
మంచిపిల్ల మారిగుచ్చి
మస్తుగ చంపాంతెనె ||అయ్యా||

ఇంజనీరింగు చదువు
అంతాంత చదువుగాదు
డాక్టరేటు చదువంటె
శాన శాన పెద్ద చదువు
ప్రొఫెషనల్ చదివెటోల్లు
ప్రొఫెసరుకు బాధపడు
మస్కా గొట్టక పోతే....
మార్కు లెయ్యరంటనే.... ||అయ్యా||

తెలుగు దేశమంటా
తెలుగులోనే చదువంటా
"మా తెలుగు తల్లికి
మల్లెపూల దండాలి"

చదువుల మంత్రిగాడు
దాన దాన నరికిండు
వాని కొడుకులను
కొడుకులా పిల్లలను
ఆంగ్రేజీ చదువులకు....
ఇంగ్లాడు పంపెనే.... ||అయ్యో||

తెల్లవారంగానే
చదువుల భాగోతం
పొద్దు మూకంగానే
దొంగ సరకు వ్యాపారం
చదువులా నేర్చి నేర్చి
గావ తెలివి మీరిపోయి
చదువూ పంద్యాలు రావి
సంతతిని దోచేరే ||అయ్యో||

ఆ చదువు నాకొద్దు
ఆ బతుకు నాకొద్దు
కలిగంత తాగేటి
కష్టజీవులా చదువు
కార్ఖాన నడిపేటి
శ్రమజీవులా చదువు
ఈ చదువు చదువ నేను
సంగంల చేర్తనే... ||అయ్యో||

# యాలరో యా మాదిగ బతుకు

యాలరో ఈ మాదిగ బతుకు
మొత్తుకుంటె దొరకదురా మెతుకు
నీకు మొత్తుకుంటె దొరకదురా మెతుకు ।యాల

మాలన్న మాదిగన్న
నీరుడన్న చేగరన్న
మేదరన్న మ్యాతరన్న
లంబడన్న చెంచన్న
కులం కులం కుమ్ముంటు
కుమిలిపోయె కూలన్న
గొంతువిప్పి పాడుతున్న ..
మనసు విప్పి వినరన్నా... ।యాల।

కొండలు తొవ్వేటి
డ్యాగలక్క మనది
వచ్చిన వనముండామొపె
మాదిగక్క మనది
పిల్లను కాపాడే
నీరుడక్క మనది
రోతను సాఫుచేసే
మ్యాతరక్క మనది

బొంద బతుకె మన బతుకని
మన బతుకుల మన్నుబోసి
బలిసిన దోపిడి దొంగలు...
బాగ బలిసి పోతుండ్రు... ||యాల||

బంగారు పంటలిచ్చె
భారతగడ్డ మనది
గంగమ్మ ప్రవహించే
పుణ్యభూమిరా మనది
గంగ యమునా బ్రహ్మపుత్ర
కృష్ణా పెన్న కావేరి
ఎన్నెన్నో జీవ నదులు
ప్రవహించే జీవగడ్డ
మాం మాడిగన్నంతే....
మంచినీళ్లు కరువాయె.... ||యాల||

గాంధిగారి ఆవులకు
గర్కదెచ్చి గడ్డిదెచ్చి
పిండిబెట్టి కుడితిబోసి
బుదగరిచ్చి పాలుపిండి
పాలు మీగడలు శాస్త్రిలు
సవంముగా మింగుతుంటె
చల్లబొట్లు శాస్త్రిలంటె....
అంటైరెరి అరగకనే.... ||యాల||

ప్రాణాలు బోవంగ
మనాదులు దొవ్వి

రక్తాలు కారంగా
రాళ్ళ గోడ బెట్టి
కంటికి ఇంపైనా
కర్నపోని బంగ్లా గట్టి
ఇంత లగ్న మైతుంటే
ఇనా మి ప్రతని పోతే
కులం తక్కువ ముండకొడుక...
గడప దాటి రాకుమనే... ||యాల||

మతం పుచ్చు కుంటేనేమో
మనసు చల్ల బత్తదని
కష్టాలు తోతయని
క్రైస్తవ మతములో చేరితే
కమ్మక్రైస్తు రెడ్డిక్రైస్తు
మాలక్రైస్తు మాదిగ క్రైస్తు
అంటరాని పిలావము...
ఎంత బరుతున్నరి... ||యాల||

మాల మాదిగల నడుమ
మంచి నీళ్ళ లాయగొట్టి
మాలోళ్ళ గిరిక దిక్కు
గజంలోతు ఎక్కువ తొవ్వి
మాలోళ్ల గిర్క దిక్కు
మాదిగోల్ల రావొద్దని
మనలో మన మిత్తరమే
తమ్ముకొని ధర్మంతో

51

తాళులాట పెట్టి దొరలు...
తమాషా చూస్తున్నారు... ॥యాల॥

సర్వంచు గ్రామపంచు
పంతగాలు తీసుకొని
కరణము కనకయ్యకు
కోడిపుంజు కాలబెట్టి
గిర్దవారు గానికి
గురుదక్షిణ చెల్లించి
తసిల్దారు పంతకముకు
తలం పానము తోకకొచ్చె
ఎర్రగ బుర్రగ ఉన్నావు
మాదిగంటె నమ్మవంటు
సర్టిఫికెటు లేకుంటే
సీటు రాదు సారంటే
వావటి మీద మాదిగోల్ల...
ముద్దరేసుకో మన్నరు ॥యాల॥

దొరవారి కొడుకులను
ఆరె అన్నందుకు
తెల్లని మల్లెమొగ్గ
చీర కట్టినందుకు
కోటేశును కాల్చిండ్రు
కొండమ్మను చెరిపిండ్రు
తప్పుడు కొడుకులను తన్న...
ఉప్పెనవలె ఉరికిరార.. ॥యాల॥

బెలిచిలో భూస్వాముల
కథ తెలుసా మీకు
దున్నేవాడిదే భూమి అన్నందుకు
భూస్వాముల కాళ్ల కాడ
పడియుండా నందుకు
భూస్వాములు ఏకమయ్యి
మీసాల దువ్వుకుంటు
పట్టపగలే మీవాళ్లను
కాళ్ళు చేతులా గట్టి
మంటల్ల విసిరేసి...
మజా చేసుకున్నరంట...                    ||యాల||

టర్క్‌మన్ గేటుకాడి
తతంగము తెలుసా
గేటు చుట్టు గరీబోల్ల
గుడిసె లున్నాయున్నా
దాటి చింపులు లేని
దీపురోల్ల వారలు
కూడు గుడ్డలేని
కార్మికుల పాకలు
ఇది చూసి సంజయ్‌కి
ఇసి ఇసి మనిపించిందంట
ఢిల్లీ లాంటి నగరంలో
అల్లి బిల్లి గుడిశెలేం
బుల్డోజర్ దీసుకొచ్చి
బూమట్టం జేసిండ్రు

గుడిసెలు పీకెయ్యొద్దని
తిరగబడ్డ వాళ్లను
పట్టణమే కాల్చినట్టు
పట్టపగలే కాల్చి కూల్చి
టాంకు కింద పడదోసి...
తారురోడ్డు వేసిందిర .. ||యూల||

ఇందిరా కాంగిరేసు
హితం జేస్తదంటా
జనతా నాయకులు
అభయం చేస్తరంటా
చిన్న పెద్ద తేడు లేక
నీ రక్తం తాగిపోతు
కవలం పిల్లల్లీరంత...
కలం గూడ మరపిపోకు .. ||యూల||

భూమంతా భూస్వాముల
వలల ఉందిరన్నా
వంను కూల్చేదాక
కులం పోదురన్నా
గనిలో తొగ్గు దన్నే
గని మనిషి పిప్పు
నమ్మిల పట్టిపోర
పన్ను చేయదార
కష్టపు బతుకు కోరకు
కత్తి నూరుకోర
నీ చెమటవకవి చేసుందా
మప్పు చెయ్యని వీలుందా
శ్రమజీవుల విముక్తి
పరికిలె త్తి రానవెయ్ ||శ్రమ||

# రిక్షా దొక్కే రహీమన్నా!

రిక్ష దొక్కే రహీమన్న
రాళ్ళు గొట్టే రామన్న
డ్రైవరు మల్లన్న
హమాలీ కొమ్రన్న
దుక్కి దున్నే దుర్గన్న
మోట గొట్టె మైసన్న
విన్పించి మా మాట
చివర్లో రైతన్న ||రిక్ష||

పేదన్న ఆ వంత
రెండు రెక్కలేవన్న
రెక్కాడకపోతే
డొక్కా నిండదోరన్న
పొద్దంత పనిలేకుంటె
పోయి రాదోరన్న
అర మెచ్చి మూలకు బడితె
పక్కా బతుకె పేదన్న ||రిక్ష||

యేండ్లు గడిచినాగాని
యెట్టి దప్పులేదన్న

మంత్రులు మారినా
నీరాత మారలేదన్న
ప్రణాళిక వేసినా
నీ గుడిసె మారలేదన్న
వట్టిగ పనిచేసిన
వార్ధి తీరలేదన్న ॥రిపీ॥

అప్పులోడింటి కాచ్చి
అలి అక్క అంటరన్న
విషం దాగి వచ్చేటి
రోజు నీ కొచ్చెనన్న ॥రిపీ॥

మార్వాడోం దెగ్గర
నీ ఇల్లు రైతన్న
రేపో మాపో వచ్చి
పత్రాలు పెత్తరన్న
టోకెల్ టెంతల్ టీసి
లైట పాడేస్తరన్న
ఇగనీవు లొందలగడ్డకే
పోయి బతుకన్న ॥రిపీ॥

బాంగీడు పిల్లకు సున్న
నాటి జేప్తి వారన్న
కట్ల కింద పోదమ్మకు
పేక పొదల్ గోప్తిన్న

ముత్యాలమ్మకు పేస్తు
ముక్కు పోగు చేస్తినన్న
ఏడులా నాచారం
ఎవ్వోపొర్లు పోతినన్న
అప్పు పెరిగిందె గాని
ఆపద తీరాలేదు
గత్తరొచ్చి పీ కొడుతే
పచ్చిపోయె నేమన్న ॥రిపీ॥

నీ కష్టాం కల్పిటికి
కారణం ఎవరన్న
దేవుడా దయ్యమా
చేసుంచె ఖర్మనా
పాపమా పుణ్యమా
లేకుంటే పూర్వజన్మ
మాయదారి మాటలింటే
బాధలేవి దప్పయున్న ॥రిపీ॥

ఊరపంచిం బంపిన
ఊరి పెద్దలోరన్న
పచ్చి రక్తము దాగే
దొరలా భూస్వాములన్న
ఫ్యాక్టరీల యజమానులు
దళారి గాళ్లారన్న
పిల్ల భరతం బట్టి
నడుం గట్టి నడువన్న ॥రిపీ॥

# నడవరో రెంకన్నా నడవరో!

నడవరో రెంకన్న నడవరో
దిర దిర
నడవరో రెంకన్నా నడవరో
రుమాల్నెల్కా చుట్టుకోని
కారం రొట్టె కట్టుకోని
గొంగడి భుజానేసుకోని
గొడ్డలి సిప్పందుకోని
నడవరో రెంకన్నా నడవరో
రాడికల్ యువజన సంఘం
రమ్మంట పిలుస్తుంది ||నడవ||

ఉదయించే సూర్యునోలె
చిగురించే కొమ్మవోలె
పదునెక్కిన కత్తివోలె....
తిరగబడ్డ తుపాకోలె.... ||నడవ||

మల్లెవనం నరికి నరికి
పండ్లవనం పెంచినోడ
భూమిని తలకిందుజేసి
బువ్వ పంచి యిచ్చినోడ

అంతను ఇంత జేసి
గింతకైనా నోరనోర ॥నరవ॥

దుక్కిల మొక్కయ్యినోద
మొక్కకు కొమ్మయినోద
కొమ్మకు పువ్వయినోద
పువ్వుకు పండయినోద
ఆ పండ్లైన వోదుకోక....
బతుకు ఎండి పోయినోద.... ॥నరవ॥

కమ్మరోల్లు కుమ్మరోల్లు
బైండ్లోల్లు బ్యాగరోల్లు
చాకలోల్లు సాలోల్లు
మాలోల్లు మాదిగోల్లు
చేతిం చెయ్యేసుకోని
అలాయ్ బలాయ్ తీసుకుని
పనిపాట్లోలంత కలిపి
దొరతో పంతెమేసింద్రట ॥నరవ॥

పోలీసుల పట్టుకోని
పొట్టు పొట్టు జేసినాము
బొక్కలన్ని విరిసి కట్టి
జైల్లల్లో పెట్టినాము
అర్లగాను అప్పయ్యలు
కరీంనగరు కూలన్నలు
ప్రాణాలే పర్వలేక
పోరు నడుస్తున్నరంట। ॥నరవ॥

# కంపిని కూలోడా

ఓ..........
పోరు శేవన్న
పోరాట రావన్న
పోరాడు దామన్న

దండాలు దండమన్న — కంపిని కూలోడా
సలామోయి సలామన్న — ,,
ఒక్క మినటు ఆగి పోవు — ,,
ఒక్క ముచ్చటవినిపోవా ; — ,,
రెక్కలమ్ముకునేటోడా....
వక్కనైన సవాలిది — ॥ఓ పోరు॥

సైరను కూతవగానే — కంపిని కూలోడా
పట్టువూని నిదురలేసి — ,,
అవల బారల వేమో — ,,
నోట్లె పిల్ల వట్లకోని — ,,
ఎముకలు కొరికే సలిల — ,,
చావొట్టు దాగిపోవు — ,,
తక్క పైకిలేసుకోని
సడకు మీద పడితివోయి — ॥ఓ పోరు॥

బట్టల ఫ్యాక్టరీలోన — కంపెనీ కూలోడా
మగ్గాన్ని నేసినేస — "
బట్టలన్ని మా నేసేమి — "
ఒరకటికి తీరలేద — "
చెమట వానవొస్తుంది — "
తానమె చెయ్యాలేదా — "
బట్టపీకు లేరంటే....
అట్ట ఎట్ల నమ్మాలే.... ॥ఓ కూలోడ॥

బరిపియర్ లమ్మయ్యా — కంపెనీ కూలోడా
గుమస్తున్న పేమన్న — "
ఆవిరంత మీదబడి — "
పెయ్యంత బుగ్గలొర్చి — "
అగ్గిమీద గుగ్గిలమై — "
బగ్గుమని మండుతుంద — "
మందుమాకు లేకపోవ — "
మూలబడితి పేమన్న — "
మందుల మొఖనేరోవికి
గుటికెడంత మందులేద ॥ఓ కూలోడ॥

పెప్పెంటి ఫ్యాక్టరీలోని — కంపెనీ కూలోడా
నాగన్న పను స్తన్న — "
టైమెంత అయ్యాదే — "
నవ్వుడు చెయ్యాపేంది — "
రిక్కా పెొక చేసిపోవ — "
ఒక్క మాట పలుకవేమి — "

కరియారం చేసేటోడ
కరియారపే పీకులేద ||ఓ పోరు||

పిప్పిరేకు ఫ్యాక్ట్రీలోని కంపెని కూలోడా
పెంద్రన్నా పెనాత్రన్న ,,
గుడిపెంత ఉడుస్తుంది ,,
పిప్పిరేకు లెయ్యరాక ,,
వెల్లని దూపాయె లెక్క ,,
పల్ల మొక పేస్తవేంది ,,
ఆకుల గతిలేని పిప్పు
రేకులాగా తెస్తవన్న ||ఓ పోరు||

బట్టల మిల్లులోని కంపెని కూలోడా
బాలన్న బాగున్నవ ,,
లాగంతా చినిగింది ,,
కొత్తది కుట్టియ్యరాద ,,
మాన్కాలంగి దొడిగినావు ,,
మంచిది కుట్టియ్యరాద ,,
చింపులం బట్టపీ తొడిగి
చిన్నబోయి వున్నవేమి
బట్టను బుట్టించెటోడ....
జానదంత బట్టలేదు.... ||ఓ పోరు||

బార్మినాపు ఫ్యాక్ట్రీలోని కంపెని కూలోడా
బొందు మియ్య సలామోయి ,,
బాబ్ జవ్వా ఆవ్వాహై ,,
బడుదా తెప్పవేమోయి ,,

బీడికుతి లెవ్వవస్తే కంపిని కూలోడా
సిగరేటుంటియ్యరాద ,,
సగం బాగి సల్లార్పిన ,,
కరుకు బీడి నా కెందుకు ,,
సిగరెట్లు చేసేటోడ
సిగరేటే పీకు లేదు ॥ఓ పోరు॥

హైపి మెటల్ ఫ్యాక్ట్రీలోని కంపిని కూలోడా
ఎంకన్న దంతమన్న ,,
అల్ల దగ్గు తున్నవేమి ,,
దూలిపోయి దుమ్ముపోయి ,,
పొగపోయి పొట్టపోయి ,,
ఊత్తులన్ని దుమ్ముకట్టి ,,
దమ్మొచ్చి దగ్గొచ్చి ,,
దగ్గుతోని తెమడొచ్చి ,,
తెమడలోన రక్తమొచ్చి ,,
రక్తంమ సూడంగనే ,,
కాల్జేతులు సల్లబడి ,,
కూటికేమో దూరమయ్యె
కాటికి కాల్జాపి వన్న ॥ఓ పోరు॥

సైకిల్ గంటివగానే కంపిని కూలోడా
ఇంటిలోన పనికూవలా ,,
దాలొచ్చిందను కుంట ,,
గిద గిద గిద గిదమాని ,,

గడపదాటి ఉరుకొచ్చి కంపిని కూలోడా
కాళ్లల్ల కలెబడి "
తీగలోలె పుట్కపోయి "
కాలి సంది కంటజూసి "
తేటుల చెయ్యేసి చూసి "
"దాని టిక్కి తేలేదా "
దాని కాయి తేలేదా" "
సేను తెత్తనని సెప్పి "
ఎంత సంబాళించినాను "

ఆ. ఊ అనకుంట "
అలిగలిగి పోతుంటే "
ఎంత చెప్పినా యినక "
బిడ్డను ఎగబడుతుంటే "
కిరి కిరి అనలేక నేను "
కిరాకయ్యి పోయినేను "
కోపమొచ్చి దబామందా "
చెంపలను వాయగొడితే "
తల్లి ఒడిన పిల్ల లేమొ "
తల్లడిల్లి గునుస్తుంటె "
గుడ్లల్ల నీళ్లు దిరిగి
నీ గుండె చెరువయ్యిందా ఓ పోరు

దాయసుంటి మనిషివి కంపిని కూలోడా
నీ రక్త మెవరు గుంజిండు "
సీసమోలె మనిషివి "
నీ సత్తు వెవరు మింగిండు "
ధీమా సముందోవిని
నీ దొక్కలెన్ని తెలెనేమి ఓ పోరు

బొగ్గు ఏసె అగ్గి ఏసె కంపిని కూలోడా
వట్యార్ల పొగ ఏసె ,,
గన్ను ఏసె మత్తె ఏసె ,,
ఇన్ని ఏసె ఆయినప్పుడు ,,
అన్ని ఏసె ఆయినప్పుడు ,,
ఏకూ ఏ యంతమాదికి ,,
అనుమాను ఇమినంత ,,
పరక్ ఎల్లి వొచ్చింది ,,
నిన్ను బొగ్గు లేపివాడు ,,
బలాదూరు తిరుగుతుండు ॥ఓ కోడు॥

మత్తె పట్టిన వాడ కంపిని కూలోడా
సత్తెమన్న యటు బోడు ,,
గన్ను ఎత్తిన వాడ ,,
గంగన్న యటు బోడు ,,
పావ పట్టిన వాడ ,,
పావన్న పడిగె యాప్ర ,,
మిషిని పడిపేవాడా ,,
మిరు మిల్లయి పెడువాలే ,,
మిల్లు పడిపేవాడా ,,
పిల్లంటయి తిరుకాలే ,,
దోపిడోల్ల మొదటల్లో ,,
బర్మాలై పేలాలే ,,
పేద పొద పోడు మన్న
ముందటుంది నయపాటె ॥ఓ కోడు॥



9)

# రిక్షావాల

రక్తంతో
నడుపుతాను రిక్షను
నా రక్తమే
నా రిక్షకు పెట్రోలు
పెట్రోల్ ధర పెరిగింది
డీజిల్ ధర పెరిగింది
నా రక్తం ధర ఏమో
రోజు రోజు తగ్గబట్టె ॥రక్తం॥

ఇరువయేండ్ల నుండి రిక్ష
తొక్కి తొక్కి విసిగిపోయి
బాపురాక బతుకలేక
బలమంత కారిపోతున్న ॥రక్తం॥

నాల్గుపైస రొక్కమొస్తె
వచ్చుకుంట గుడిసె కొత్త
పేట కిరాయి పెరుగుతుంటె
గునుసుకుంట వండుకుంట
గిరాకైన కాకున్న
పేట కిరాయి కట్టాలె ॥రక్తం॥

తొక్కి తొక్కి చూపిరి
తిత్తులన్ని చెడిపోయె
దగ్గి దగ్గి బొమికలన్ని
పుచ్చిపోయి అల్లాడాయె ||రక్తం||

గుడ్లు పండ్లు మంచి తిండి
తినమని డాక్టరు చెప్పె
తిండే దొరకక పోతే
మంచి తిండి లేకపోదు ||రక్తం||

ఏది కొనబోదమన్న
అగ్గిమండి పోబట్టె
ధరలేమొ పెరగబట్టె
రిక్షా కిరాయి తగ్గబట్టె ||రక్తం||

వయసుల సంపాదించింది
నయాపైస ఆస్తి లేదు
రక్త మురిగి పోబట్టె
తల నెరసి పోవట్టె ||రక్తం||

పోలీసు కాదుకు వాడు
భూలోకం యముడు
పీడబట్టె ఆరబట్టె
ఏపుక తింటాడు వాడు ||రక్తం||

చావబోయె నా తల్లికి
శివగంటి బోతమన్న
గంటి పిల్లకన్న ఇంట్ల
గవ్వ కూడ బెట్టలేదు ||రక్తం||

దొర కొడుకులు రిక్ష ఎక్కి
అరిగోస పెడ్తారు
తప్పతాగి తిప్పరిల్లి
పాంట్ పైపకార వాల్లు
పదిపొల్లు కొసుదురారు ॥ర క్తం॥

విస్నెక్కిన వీరుడెవరో
నా కండ్లు తెరిపించెను
ఆపద సంపద అడిగి
అయ్యో పాపమన్నారు
లక్షల కోట్లు దొరలకు
ఎట్లొచ్చెనో తెలిపిండు
దారిద్రం లోయేటి
దారొకటి చూపిండు ॥ర క్తం॥

అన్న చెప్పిన మాట
కలల గూడ మరిచిపోను
కూలన్న లందరితో
కలిసిపోతాడులాను ॥ర క్తం॥

# ఏది గొనేటట్లు లేదు !

ఏది గొనేటట్ల లేదు
ఏది తినేటట్లలేదు
వాగులో-వాగన్నా
దర ఇట్లా పెరగవట్టె
వాగులో వాగన్నా ॥ఏది॥

అమ్మడిగి అయ్యెక్కె
అయ్యడిగి అమ్మెక్కె
వాగులో వాగన్నా
దరల మీద దరలెక్క
వాగులో వాగన్నా ॥ఏది॥

తెర మొచ్చి పోరంతా
పెంద పెంద అయిపోతె
తొక్కు సూడుకుందామని
చింతపండు కొనబోతె
చింతలెక్క దర జూడు
వాగులో వాగన్నా
సూరెక్క ఎక్కిరిచ్చె
వాగులో వాగన్నా ॥ఏది॥

పచ్చి జారెంత కింత
పచ్చ గాసి పోద్దామని
చెయి వంచి చీమగాని
పేద పచ్చ గోవలోతె
పేదపచ్చ ఒచ్చెతాద
నాగులో నాగన్నా
పెటాకంత దాకపాయె
నాగులో నాగన్నా ॥ఏది॥

పండుగ దినమూగోలె
పోశ పొందుకుందామని
మక్కులు తెగిపడ్డట్టు
చెక్కెర పే గాన లోతె
చెక్కెర ధర యిమ్మగావే
నాగులో నాగన్నా
చెక్కెరొచ్చి పట్టాయే
నాగులో నాగన్నా ॥ఏది॥

దసర గోలె పండోళ్లకు
పైసు బట్ట దేపులోతె
బారెడంత పన్నులోయి
మూరెడంత పచ్చాయె
పైసుబట్ట ధర జాస్తె
నాగులో నాగన్నా
పచ్చు పైసు బెట్న రాకపాయె..
నాగులో నాగన్నా ॥ఏది॥

గ్యాసుమాసె కొవమేసె
కోసంత పైసగలతె

ధర్మం నవ్వుడు జేసి
దర్వాజా మూసుకునే
ఖాకీ దర్వాసోని
కరవల్ల అడుగు బెరిగె
ఏ గుడ్డిదీప మారిపాయె
వాగులో వాగన్నా
ఏ గుడిసంతా సీకటాయె
వాగులో వాగన్నా ॥ఏది॥

ఈ కల కల రాజ్యంలో
పెట పెట పేగుల మాడ్చే
కల కల రాజ్యాన్ని గూల్చు
వాగులో వాగన్నా
పట పట పండ్లు గొరుకూ
వాగులో వాగన్నా ॥ఏది॥

దొంగలు దొంగలు గలిసి
ఊర్లు పంచు కున్నట్రా
దొరలు దొరలు గలిసి
రాజ్యమేలు తున్నరంట
ఈ దొంగల గద్దెదింప
వాగులో వాగన్నా
యుద్ధం చేద్దామురార
వాగులో వాగన్నా ॥ఏది॥

# ఎన్నెలో యెన్నెలా...

రావవా వంచనాలో ఎన్నెలా..
రావా నీ కొండవాలో ఎన్నెలా... రావ॥

ఎవరీ పిల్లలమ్మ ఎన్నెలో యెన్నెలా
ఏ తల్లి బిడ్డలమ్మ „
ఏ ఇంటి వెలుగులమ్మ „
ఏ మంటి పువ్వులమ్మ „
చిన్నారి నా తమ్ముడా ఎన్నెలా
జున్ను చిన్నారుకు అన్నలే ఎన్నెలా రావ॥

మానాగు పీవపోల్లు ఎన్నెలో యెన్నెలా
నూరేండ్లా బతికెటోల్లు „
ఒక్కపల్కటి వాల్లు „
పాటలా మొదలు వాల్లు „
దాకులాంటి నా అన్నలు ఎన్నెలా
దాగంటికి తమ్ములే ఎన్నెలా రావ

ఆయువిచ్చి బాయిచిదీ ఎన్నెలో యెన్నెలా
అన్నదమ్ముల విడిచి „
కన్నవారిని ఇడిచి „
ఎటుబాయి వెల్లినారు „

పోరుకు బయలెల్లినవారే ఎన్నెలా
వాల్లా తూరుపు బిడ్డలమ్మ ఎన్నెలా ॥రావ॥

పది మంది కొరకు ఒల్లా ఎన్నెలో యెన్నెలా
పాట పడుతున్నోల్లు "
ఆపం గుండెలలోన "
గూడు కట్టుకున్నోల్లు "
పానాలకు పర్వలేక "
పోరాటం జేసెటోల్లు "
రాడికల్ పిల్లలమ్మ ఎన్నెలా
వాల్లా తుపాకీ రవ్వలమ్మ ఎన్నెలా ॥రావ॥

# లష్కరు బోనాలంట !

అయ్యాల్ల రేపంట
లష్కరు బోనాలంట
మన బోనా లెన్నడమ్మో-ఓ బాలమవి
మన బోనా లెన్నడమ్మో-ఓ బాలమవి ॥అయ్యా॥

ఉతికిన చీర లేదు
మారు దొడగ రైక లేదు
బోనానికి బొట్టులేదు
కాంమ్మకు కోడిలేదు
బోనమెట్ల కిద్దామయ్యో-ఓ బావయ్యో
బొట్టు లేక బోదామయ్యో-ఓ బావయ్యో ॥అయ్యా॥

పిపిపిల్ల లున్నారు
వరుల మొకం జూస్తారు
మల్లొచ్చే వాటికల్ల
మంట్లెనో ఇంట్లెనో
యాడాది కొక్క దినం
యాడన్న పుట్టిచ్చి
కోడిపుంజా కొయ్యిపిల్లో-ఓ బాలమవి
కొత్తెర బిర్యానొండే పిల్లో-ఓ బాలమవి ॥అయ్యా॥

పండుగింట్ల పీనుగెల్ల
పండు గెసుక పండుగొచ్చె
పండుగ పేరుతోని
అల్లుడొచ్చె బిడ్డొచ్చె
బిడ్డని తోల్క పోను
ఇయ్యపురాలూ వొచ్చె
కల్లు పార దావకుంటె
మాటా మర్యాద బోయె
అపూటకు లేనోల్ల మో..ఓ రావయ్యా
అప్పుల పాలై పోతామో..ఓ రావయ్యా ॥ఇయ్యా॥

అప్పు అప్పంటావు
ఏపుంత అప్పు మనకి
తెచ్చెటోల్ని నేనైతి
తీర్చెటోల్ని నేనైతి
ఉరక బెద్రియ్యపోకె
ఊఁ....అ....అంటుంటావు
చిన్నోడు చేతికందితే..ఓ లాలమని
తీసముంచి తీర్చుదాములే..ఓ లాలమని ॥ఇయ్యా॥

పోయినేడు చేసినప్పు
ఈ యేటికి తీరదాయె
కడకోల్ని జీతమిడాడి
కొల్లు కలకాయ దెప్తి
తప్పరి సూడక పోతివి
లేనిది సూడక పోతివి

శే,శే-శెప్పుంటివి
పెట్టు పెట్టు పెట్టుంటివి
ఉన్నదంత ఊడ్చిపెట్టితివో-ఓ బావయ్యా
ఉపాసము నేను ఉంటిరో-ఓ బావయ్యా ॥ఇయ్యా॥

ఇందిరమ్మ ఎక్కిందే
ఇగ మనకేమి తక్వ
గాసం ధర దింప్తవంట
రేషన్ ధర దింప్తదంట
ఒప్పొ వప్పొ చెయ్యేసిపెట్లో-ఓ బాలమని
బొట్టు కోసం దియ్యేసిపెట్లో-ఓ బాలమని ఇయ్యా

తలంత బంగమంట
తలకు మానె లేదంట
ఇందిరమ్మ పాలనంటె
ఇగ వాటు క్రొత్తకాదు
ఏండ్లకు ఏండ్లుజూపి
ఏమి బాపుకున్నాము
అరచేతిలో వైకుంఠమో-ఓ బావయ్యా
అమ్మ, మనకు జూపిస్తుందో-ఓ బావయ్యా ॥ఇయ్యా

ఏమో... ఇందిరమ్మను దిడితే
ఇంట్లకెల్లి ఎల్లగొట్టత
మాల మాదిగోల్లకు
మళా మళా శేస్తవంట
ఉన్నోళ్ల భూములన్ని
లేనోల్లకు ఇస్తదంట

విలువ పీడ లేనోళ్లకు
గుడిసెలు గట్టిస్తదంట
ఇందిరమ్మ పాలన జూడే-ఓ బాలమని
ఇంద్రలోకం జేస్తదె పిల్లో-ఓ బాలమని ॥అయ్యా॥

చెప్పేదానికి లేకున్నా
ఇనెటోనికి సిగ్గు లేక
ఆనోట, ఈనోట
అంటుంటే ఇనలేక
పట్నంలో గుడిసెలన్ని
పీకుతుంటె సూడలేక
గారడి జేస్తున్నది బావో-ఓ బావయ్యా
గంపకింద గప్తది బావో-ఓ బావయ్యా ॥అయ్యా॥

ఆ అంటే ఈ అంటవు
ఈ అంటే ఆ అంటవు
ఔనంటే కాదంటవు
కాదంటే ఔనంటవు
నీ మనసులున్న మాట జెప్పవే-ఓ బాలమని
నా మనసు దండి జెయ్యకెపిల్లో-ఓ బాలమని ॥అయ్యా॥

నా ఊపెనుక ఊపోడు
ఇల్లిడిసి పోయిండు
పేదోల్ల రాజ్యానికి
పోరాట కదిలిండు
అల్లా తొవ్వల మనము
నడిచి పోరాడినపుడు
గొర్రెపిల్ల కోద్దాం బావో-ఓ బావయ్యా
ఎర్ర కోటం ఓద్దాం బావో-ఓ బావయ్యా ॥అయ్యా॥

# వరద పాట

ఏమని చెప్పుదు బాబు
నేనెంతని చెప్పుదు బాబు
నిన్న మొన్ననే నెత్తుటేరం
వరద లొచ్చినాయి బాబు ఏమని

యుద్ధ మొచ్చినగాని బాబు
యెద్దు మొద్దయిన మిగిలేదిబాబు
గత్తరొచ్చిన గానిబాబు
గడ్డిపోచైన మిగిలేదిబాబు ఏమని॥

ఆబాధ చెప్పలేను బాబు
అదంతకు సూడలేను బాబు
ఉప్పెనొచ్చింది బాబు
ఊళ్ళన్ని మింగింది బాబు ॥ఏమని

తల్లిదా చూడంగ బాబు
పిల్లలే మునిగారు బాబు
పిల్లలా ఏడ్వంగ బాబు
తల్లులే మునిగారు బాబు
పిడాపెత్తు పిల్లలో బాబు
మునుగుతూ తేలుతూ బాబు

పిలుస్తునా వచ్చారు బాబు
పేలి పాలైనారు బాబు ॥ఏమని॥

బంగారు పంటలు బాబు
గంగలో గలిశాయా బాబు
అయినోల్లు కానోల్లు బాబు
ఆగు పాలైనారు బాబు
బంరెడ్లు పోయినాయి బాబు
బాసండ్లు పోయినాయి బాబు
నమ్మేవో నమ్మవో బాబు
మానము దాసుకోవ బాబు
మసిపెల్కారే మిగిలే బాబు ॥ఏమని॥

చర్చిలో కొడుకులు బాబు
చర్చిలోనే చచ్చినారు
గుడిలోన దాగున్నవారు
గుడిలోనె సచ్చారు బాబు
కన్నకొడుకులను బాబు
కాకులు గద్దలు బాబు
కండ్ల ముంగటనే బాబు
పొడ్చుక తింటుంటె బాబు
కపాల పూడ్చేటి బాబు
మనుషులే కరువైరి బాబు ॥ఏమని॥

వచ్చేరు పావంగ బాబు
ఒచ్చోరు ఖర్పిందు బాబు

మామూలు చట్ట ధరబాబు
మూడు రూపాయలై పాయె బాబు
మంచినీళ్ళు గూడ బాబు
మా కమ్మివారంటె బాబు
ఇది ఏమిసర్కారు బాబు
ఇది సత్తైనానుగాను బాబు ||ఏమని||

మువ్వు ఏమన్న చెప్పుబాబు
మువ్వు ఎంతన్న చెప్పుబాబు
మామేలు కోరేటి బాబు
మారాజులా లేరుబాబు
దివిపీను అంతసూ బాబు
ఎర్రపైతేను బాబు
ఏటి బాధలు తీరుబాబు
కోటి బాధలు తీరుబాబు ||ఏమని||

# దచ్చన్న దారిలో

దచ్చన్న దారిలో
దచ్చన్న దారిలో
నీదారి నాదారి
పోరు దారేరో ||దచ్చ

ద్రోపది రాజ్జెమ్ములో
పీలుప వాలుప
అరియూవ లాయెరో
దచ్చన్న దారిలో.... దచ్చ||

దొరల రాజ్జెమ్ములో
దూప గంజి జీతపూటె
దూపదీర దాయెరో
దచ్చన్న దారిలో ||దచ్చ

దచ్చన్న దారిలో
పుట్టకొద్ది పండించి
పూటకు వస్తిమిరో
దచ్చన్న దారిలో ||దచ్చ||

దచ్చన్న దారిలో
పగదాల పంటదీసి
పస్తుల పంటిమిరో
దచ్చన్న దారిలో ||దచ్చ||

దచ్చన్న దారిలో
అద్దాల మేడగట్టి
అకులల్ల దండిపూ
దచ్చన్న దారిలో. .. ||దచ్చ||

దవ్వున్న దారిలో
దోపెడు రక్తంకొరిచి
పిడికెడు తిండిమిరో
దవ్వున్న దారిలో      దవ్వు ।

దవ్వున్న దారిలో
చెమట ధర తగ్గిందని
సమ్మె చేసి నందుకే
దవ్వున్న దారిలో      । దవ్వు॥

దవ్వున్న దారిలో
దొరలంతా గలిపినిమ్ము
పేరలేసి వాడురో
దవ్వున్న దారిలో ...      దవ్వు ।

దవ్వున్న దారిలో
కుమిలి కుమిలి మనసంతా
కుంపటైవాదిరో
దవ్వున్న దారిలో      । దవ్వు

దవ్వున్న దారిలో
పెరతోయైనా సిమ్ము
పెర యడిపిస్తామురో
దవ్వున్న దారిలో      ।దవ్వు॥

దవ్వున్న దారిలో
కూలోల్ల పందర్ని
కూడ గట్టుకొనిరో
దవ్వున్న దారిలో....      దవ్వు ।
దవ్వున్న దారిలో
మిషతం దండోరె
దొరం మీద బదురాదో
దవ్వున్న దారిలో,....      దవ్వు॥

# సూర్యుడూ సెంద్రుడు

సూర్యుడూ సెంద్రుడూ సుట్టమైరాంగో
కాల్లకు సీల్లిచ్చి కన్నీల్లా దీసే

అడివిలో ఎర్రమల్లె పూసినదన్నా
అడివన్న అందరూ దాగున్నదన్నా ॥సూర్యుడూ॥

పెదకోల్ల పెదమల్లె వాడి పోయింది
పెద్ది శంకరన్న యాడున్న దన్నా ,,

మదర్వాడ పల్లెలో మల్లెబూసింది
ఏతల్లి కడుపులో అన్న వెలిసిందో ,,

గోండు గూడెంలోన ఎలుగు బుట్టింది
ఏ ఎలుగులో అన్న దాగున్న దన్నా ,,

బెల్లంపల్లిలోన బాల పుట్టింది
ఏ బాలునీ పేరు శంకరన్నన్నా ,,

బొగ్గు గుట్టలోన అగ్గి బుట్టింది
ఏ అగ్గి కడుపులో అన్న దాగుండో ,,

శంకరన్న తల్లి కడుపుగాలింది
ఇంటింటా గద్దెకు నిప్పంటు కుంది ,,

# రావనా ఉయ్యాలో

రావనా ఉయ్యాలో—అయ్యయ్యో
దేవనా ఉయ్యాలో
శంకరన్నా దళము పోశెల్లి పోంగా — రావనా
ఏమకమండి ఎముడు కూట జేర్పింతే — రావనా
నాగేటి సాల్లల్ల నా అన్న వాలిగె — ”
కుంగేటి సూర్యుడు తొంగి సూసిందే — ”
కొన్న పేనూ అంత సిన్న బోయింది — ”
బువ్వ బెట్టిన అవ్వ బోరుమన్నాది — ”
పాలు దాపిన తల్లి పండ్లు కొరికింది — ”
పిళ్ళబోసిన చెల్లె పిప్పయ్య లేపే — ”
మరఠ్వాడా అంత మంటలేపింది — ”
బెల్లంపల్లి అంత బల్లెమై లేసింది — ”
సింగరేణి గనిలా సైరనూ మోగె — ”
రక్తంతో రాతికల్ల దాన పేపింద్రు — ”

2961

